
www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు: 08 వెల : రూ.5.00
published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 153 | బుధవారం | 13.11.2024

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681


02

## నిందితుడి కోసం గాలిస్తున్నాం

- కలెక్టర్ పై దాడి కేసులో 16 మందిని అరెస్ట్
- 57 మందిని అదుపులోకి తీసుకున్నం
- సురేశ్‌ను కీలక వ్యక్తిగా గుర్తించాం
- అతని వెనుక ఎవరున్నారో అరెస్ట్ అయ్యాక తెలుతుంది
- ఐజీ సత్యనారాయణ

ఫిరాయింపుల కేసుపై హైకోర్టు తీర్పు

## రిజర్వ్

- సింగిల్ బెంచ్ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లిన అసెంబ్లీ కార్యదర్శి
- అప్పీల్ చేసే అర్హత లేదన్న బీఆర్ఎస్ తరపు న్యాయవాది
- వాదనలు ముగిసినట్లు వెల్లడించిన సీజే ధర్మాసనం


02

### ఏపీ.. బెంగళూరుతో పోటీపడితే

# కిక్కేముంది

### న్యూయార్క్, సియోల్ సిటీలతో పోటీ పడతా

బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఏముంటుంది

'నార్త్ సౌత్' కాదు...

'సౌత్ నార్త్' ఎందుకు అనడం లేదు

'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు తీసుకుంటాం

ఈరేస్ స్కామ్ నుంచి తప్పించుకొనేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారు

నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టం


02

ఫార్మా కంపెనీలకు రైతుల

## భూములు అప్పజెప్తారా?



లగిచెర్ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

అక్రమ కేసులు పెడితే మంచిది కాదు

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

02



కేసీఆర్ రైతు సీఎం అయితే,

## రేవంత్ బూతుల సీఎం

కాంగ్రెస్ ప్రభుత్వానివి మాటలెక్కువ, పని తక్కువ

ఎన్నికల సమయంలోనూ రైతుల విషయాలను రాజకీయం చేసిన్రు

రేవంత్ సర్కార్ వచ్చాక ఒక్క విడత కూడా రైతుబంధు పడలే

మాజీ మంత్రి హరీశ్ రావు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** రైతు సీఎం కేసీఆర్ అయితే, బూతుల సీఎం రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కోరుట్ల నుంచి జగిత్యాల వరకు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్ర ముగింపు సభలో పాల్గొన్న హరీష్‌రావు మాట్లాడారు. 'ఎమ్మెల్యే సంజయ్ రైతుల కష్టాలు చూసిండు కాబట్టే పాదయాత్ర చేపట్టిండు. ధాన్యం దళారుల పాలైపోయింది. రూ.500 బోనస్ ఇస్తానన్నాడు. బోనస్‌తో కలిపి 2820 రూపాయలు క్వింటాలుకు అందాల్సి ఉంటే పద్దెనిమిది, పందొమ్మిది వందలకే దళారులకు అమ్ముకుంటున్రు. వడ్లు కొన్న 24 గంటల్లో పైసలు పడాలని నాడు కేసీఆర్ చెబుతుండే. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానివి మాటలెక్కువ, పని తక్కువ. ఎన్నికల సమయంలో కూడా రైతుల విషయంలో

మిగతా 2లో..

అమృత్ టెండర్లు అర్హత లేని వాళ్లకు

## ఇచ్చిందే కేటీఆర్..

- వాటిని రద్దు చేయాలని నేనే చెప్పాను
- మేము టెండర్ పిలవడం వల్ల రూ.65 కోట్లు ప్రభుత్వానికి మిగిలాయి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి


02

నేతన్నలు అధైర్యపడొద్దు..

## అండగా ఉంటాం

మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు


02

అమాయక రైతులను

## అరెస్టు చేయొద్దు

- లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును విరమించుకోవాలి
- కొడంగల్ కలెక్టర్ పై దాడి చేయడం విచారకరం
- ఫార్మా కంపెనీకి భూమి ఇచ్చేందుకు రైతులు సుముఖంగా లేరు
- బీజేపీ ఎంపీ డీకే అరుణ


02

## సీఎం రేవంత్

కాంగ్రెస్‌ను ముంచుతున్నాడు

- రేవంత్ సొంత నియోజకవర్గంలోనే ప్రజల నుంచి తిరుగుబాటు మొదలైంది
- కాంగ్రెస్ పార్టీని వాడుకుని రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు
- నిజమైన కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారు
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి


02

## ప్రజలను రెచ్చగొట్టి కలెక్టర్‌పై దాడి

ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాం

అధికారం పోయిందని బీఆర్ఎస్ నేతలు ఆక్రోశంతో ఉన్నారు

ప్రభుత్వ పథకాలను అడ్డుకోవాలని చూస్తున్నారు

మంత్రి శ్రీధర్‌బాబు


02

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# అమాయక రైతులను అరెస్టు చేయొద్దు

- లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును విరమించుకోవాలి
- కొడంగల్ కలెక్టర్ పై దాడి చేయడం విచారకరం
- ఫార్మా కంపెనీకి భూమి ఇచ్చేందుకు రైతులు సుముఖంగా లేరు
- బీజేపీ ఎంపీ డీకే అరుణ

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లగాచర్ల ప్రాంతా రైతుల మనోభావాలను దెబ్బ తీయకుండా పంతాలకు పట్టింపులకు పోకుండా ఫార్మా కంపెనీని విరమించుకోవాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపీ డీకే అరుణ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ కలెక్టర్ పై దాడి చేయడం విచారకరమని బాధాకరమని దాడిని ఖండిస్తున్నట్లుగా తెలిపారు. ఫార్మా కంపెనీకి కావలసిన భూమి రైతులు ఇవ్వడానికి సుముఖంగా లేరని తెలిపారు గతంలో కూడా ఫార్మా వద్దు వ్యవసాయం ముద్దు అని రైతులు చేపట్టిన ధర్నాను కూడా తాను మద్దతు తెలిపినట్లుగా పేర్కొన్నారు. అంతేకాక ఈ ఫార్మా కంపెనీకి దశలివారీగా భూమి రైతుల నుంచి తీసుకోవడానికి ప్రభుత్వం పూనుకుందని అన్నారు. మూడు గ్రామాలలో ఉన్న వారందరూ ఎస్సీ ఎస్టీలకు చెందిన వారిని అక్కడున్న రైతులకు ఫార్మా కంపెనీలు ఇలాంటివి పెద్ద ఎత్తున విషయం ఏమి తెలియదని అన్నారు. తమకు ఫార్మా కంపెనీలు వస్తే ఉద్యోగాలు వస్తాయని నమ్మశక్యంగా లేదని రైతులు తెలిపారని అన్నారు. అక్కడున్న రైతులకు చదువు తక్కువగా ఉంది టెక్నికల్ ప్రాబ్లం వల్ల మాకు ఉద్యోగాలు కూడా వస్తాయని నమ్మకం రైతులకు లేదని అన్నారు. ఇవన్నీ తెలుసుకున్న ముఖ్యమంత్రి ముందస్తుగానే తన నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో ముందస్తుగా రైతుల మనో బావలను తెలుసుకోవాలని అన్నారు. పంతాలకు పట్టింపులకు పోకుండా ఫార్మా కంపెనీ నీ విరమించుకోవాలని అన్నారు తాను కూడా గతంలో కూడా అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినప్పుడు పెద్దపెద్ద కంపెనీలను కూడా ప్రజల కోరిక మేరకు విరమించుకోవడం జరిగిందని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి తన నియోజకవర్గంలో రైతుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని విరమించుకోవాలని తెలిపారు అదేవిధంగా. దాడి ఘటనను కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్లు దాడికి పాల్పడిన వారిని గుర్తించి వారిని కూడా కఠినంగా శిక్షించాలని అన్నారు అంతేగాని అమాయక రైతులను బలి చేయవద్దని పేర్కొన్నారు.

# ఏపీ.. బెంగళూరుతో పోటీపడితే కిక్కేముంది

- న్యూయార్క్, సియోల్ సిటీలతో పోటీ పడతా..
- బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఏముంటుంది
- 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' ఎందుకు అనడం లేదు
- 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు తీసుకుంటాం
- ఈ-రేస్ స్కామ్ నుంచి తప్పించుకొనేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారు
- నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టం

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తాను పోటీపడేది పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లతో కాదని, న్యూయార్క్ సిటీ, సియోల్ వంటి నగరాలతోనే పోటీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా ముందుకు సాగుతున్నామన్నారు. బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఉండనే ఉండదన్నారు. ప్రస్తుతం ప్రపంచం కుగ్రామంగా మారిపోయిందని, కాబట్టి ప్రపంచ నగరాలతో పోటీ పడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అదానీ పెట్టుబడులు పెడితే... అభివృద్ధి చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఇతరుల చేతుల్లో ఉన్న వాటిని లాక్కొని అదానీకి ఇవ్వాలని తమకు లేదన్నారు. అదే బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉన్న తేడా అన్నారు. ఎన్నికలకు ముందు సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, వాటిని క్రమంగా అమలు చేస్తున్నామన్నారు. తాను ఏడో గ్యారెంటీగా డెమోక్రసీని తిరిగి తెస్తానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. అందుకే కేసీఆర్ మూసేసిన ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌ను తాను తెరిచానన్నారు. కేటీఆర్, హరీశ్ రావు కూడా అక్కడకు వచ్చి ధర్నా చేసేందుకు అవకాశం ఇచ్చానన్నారు. 20042014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో గుజరాత్ మోడల్ ప్రచారం కోసం కేంద్రం తరపున పూర్తి సహకారం అందించారని, అందుకే ఆరోజు సీఎంగా ఉన్న మోదీ గుజరాత్‌ను అభివృద్ధి చేసుకోగలిగారన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేస్తామని చెబుతున్నారని, మరి తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు లేకుండా ఎలా చేయగలుగుతారని ప్రశ్నించారు.

**సౌత్ నార్త్ ఎందుకు అనడం లేదు...?**

మీడియా ప్రతినిధి 'నార్త్, సౌత్' అంటూ ఓ ప్రశ్న వేయగా... మీ ప్రశ్నలో వివక్ష ఉందని, 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' అని ఎందుకు అనడం లేదన్నారు. దానికి మీడియా ప్రతినిధి, ఓకే 'సౌత్ నార్త్' అని కరెక్ట్ చేసుకున్నారు. తెలంగాణ రూపాయి కేంద్రానికి ఇస్తే తమకు 40 పైసలు మాత్రమే వస్తున్నాయన్నారు. అదే బిహార్‌కు రూ.7, యూపీకి రూ.2కు పైగా పోతోందన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు వస్తున్నాయన్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఎందుకు ఉండాలని ప్రశ్నించారు.

**కేటీఆర్ పై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు...**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈరేస్ స్కామ్ నుంచి తప్పించుకొనేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారన్నారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. గవర్నర్ అనుమతి నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ వచ్చారన్నారు. అవినీతి పార్టీ బీజేపీను అంతం చేస్తామన్న కేటీఆర్.. ఇప్పుడు ఆ పార్టీ నేతలను ఎలా కలుస్తున్నారని సీఎం ప్రశ్నించారు. భాజపాభారాస చీకటి బంధం బయట



పడుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్...**

''అమృత్ టెండర్లపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా నా బంధువులు కాదు. సృజన్ రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడే. భారాస హయాంలో సృజన్ రెడ్డికి రూ.వేల కోట్ల పనులు కేటాయించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని ఉపేందర్ రెడ్డే చెప్పారు. ఈ టెండర్ల గురించి ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్. కోర్టుల్లో కేసులు వేస్తామన్నా.. వేసుకోండి'' అని రేవంత్ రెడ్డి అన్నారు.

**నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే...**

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్, ఇతర అధికారులపై దాడిని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించారు. దాడులు చేసిన వారిని.. చేయించిన వారిని.. ఎవర్నీ వదలబోమని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు భారాస హయాంలో జరిగితే సమర్థిస్తారా? అధికారులపై దాడులను భారాస ఎందుకు ఖండించదు? అని ప్రశ్నించారు. పైగా దాడి చేసిన వారిని ఎలా పరామర్శిస్తారని, దాడులను ప్రోత్సహించేందుకే పరామర్శలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దంటే.. భాజపాకి సహకరించినట్లు కాదా? అని సీఎం ప్రశ్నించారు.

# కేసీఆర్ రైతు సీఎం అయితే, రేవంత్ బూతుల సీఎం

మొదటిపేజీ తరువాయి

రాజకీయం చేసిన్రు, రైతుబంధు విషయంలో ఎలక్షన్ కమిషన్ కు కంప్లైంట్ చేసిన్రు. ఈ సర్కారు వచ్చాక ఒక్క విడత కూడా రైతుబంధు పడలే. దాన్ని ప్రశ్నించడానికే మా సంజయ్ పాదయాత్ర చేసిండు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు బాండ్ పేపర్లు రాసిచ్చిండు. పార్లమెంట్ ఎన్నికలప్పుడు ఒట్లు పెట్టిండు రేవంత్. రైతు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తా అన్నడు. రుణమాఫీ అయిందా..?రేవంత్ రెడ్డి చేసిన తప్పుకు కొందరు రైతుల మిత్తీ పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. రైతుబంధుకు, రుణమాఫీకి డబ్బుల్లేవంటగానీ మూసీకి మాత్రం లక్షా యాభై వేల కోట్ల ఖర్చు పెడతానంటుండు రేవంత్ రెడ్డి. 24 గంటల కరెంట్ ఇచ్చి చూపిన ఘనత కేసీఆర్‌ది. మా సంజయ్ పాదయాత్ర కేవలం ట్రైలర్ మాత్రమే..రేపు ముందర



ఉంది 70 ఎంఎం సినిమా.జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తిగా దండోరా ప్రకటించాం'అని హరీశ్‌రావు అన్నారు.

# ఫార్మా కంపెనీలకు రైతుల భూములు అప్పజెప్తారా?

- లగిచెర్ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం..
- అక్రమ కేసులు పెడితే మంచిది కాదు
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**ప్రజానావ, హైదరాబాద్:**

ఫార్మా కంపెనీలకు రైతుల భూములను అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. లగిచెర్ల అరెస్టుల ఘటనపై ఢిల్లీ నుండి ఈటల రాజేందర్ స్పందించారు. లగిచెర్ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అక్రమ కేసులు పెడితే మంచిది కాదని హెచ్చరిస్తున్నాము. వారి మీద కేసులు పెడితే యావత్ తెలంగాణ సమాజం తిరుగుబాటు చేస్తుందన్నారు. ఫార్మా కంపెనీలకు అవసరమైతే వారే భూసేకరణ చేసుకుంటారు కానీ ప్రభుత్వం మధ్యలో బ్రోకర్ లాగా వ్యవహరించాల్సిన అవసరం లేదన్నారు. నీకు ఓట్లు వేసింది బ్రోకర్ గిరి చేయడానికి, మధ్యవర్తిత్వం చేయడానికి కాదని కీలక వ్యఖ్యలు చేశారు. లగిచర్ల గ్రామంలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిని అక్కడ రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. మా భూములు గుంజుకోకండి, మా ఉపాధి మీద దెబ్బకొట్టకండి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా.. వినకుండా ఫార్మా కంపెనీలకు రైతుల భూములను అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ధర్నాలు చేశారు, నిరసనలు తెలిపారన్నారు. గ్రామసభలను బహిష్కరించారన్నారు. స్వయంగా ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో ధర్నాలు కూడా నిర్వహించారు. అయినప్పటికీ వారి మాట పెడచెవిన పెట్టి ప్రభుత్వం భూసేకరణ కోసం సమావేశం ఏర్పాటు చేసింది. దీనితో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారని స్పష్టం చేశారు. దీనిని అడ్డం పెట్టుకొని కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులు గ్రామాలలో మోహరించి అరెస్టు చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అక్రమ కేసులు పెడితే మంచిది కాదని హెచ్చరిస్తున్నామని తెలిపారు. భూ సేకరణ రైతుల ఇష్ట ప్రకారం చేయాలి



తప్ప బలవంతంగా తీసుకునే అధికారం మీకు ఇవ్వలేదు. గతంలో ముచ్చర్లలో ఫార్మసిటీ కోసం 8 లక్షలకు భూములు సేకరించి కోటి రెండు కోట్లకు ఫార్మా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని, బీజేపీగా మేము కూడా వ్యవహరించే వ్యతిరేకించామన్నారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పరమైన భూములు ఇవ్వండి కానీ ప్రైవేటు వ్యక్తుల భూములు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తున్నాను. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఉద్యోగ కల్పన చేస్తామని చెప్తున్నారు, కానీ ఇప్పటివరకు భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. పేదల భూములు గుంజుకొని పెద్దలకు కట్టబెట్టి ఆ భూములతో డబ్బులు సంపాదించే హక్కు ఎవరికీ లేదన్నారు. ఫార్మాసిటీ పేరిట అక్కడి ప్రాంత ప్రజానీకంపై ప్రభుత్వం చేస్తున్న దుచ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. అక్రమ అరెస్టులు చేసి, వారి మీద కేసులు పెడితే యావత్ తెలంగాణ సమాజం తిరుగుబాటు చేస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. ప్రజలు కూడా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుదాం. మేమంతా మీకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నామని ఈటల రాజేందర్ తెలిపారు.

# ప్రజలను రెచ్చగొట్టి కలెక్టర్‌పై దాడి

- ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాం
- అధికారం పోయిందని బీఆర్ఎస్ నేతలు ఆక్రోశంతో ఉన్నారు
- ప్రభుత్వ పథకాలను అడ్డుకోవాలని చూస్తున్నారు
- మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రజానావ, హైదరాబాద్:**

మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము ఇలాంటి చర్యలకు దిగలేదని, బీఆర్ఎస్ వినకుండా ఉంటే.. మేము న్యాయపరంగా వెళ్లే వారమని, పరిశ్రమలు ప్రగతికి ముఖ్యమన్నా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. మీరు పరిశ్రమలు పెట్టినప్పుడు మేము ఇలాగే చేస్తే... అభివృద్ధి జరిగేదా..? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. వైఫల్యాలపై కూడా సమీక్ష చేస్తామని, ఇంటలిజెన్స్.. లా అండ్ ఆర్డర్ వైఫల్యాల మీద కూడా సమీక్ష ఉంటదన్నారు శ్రీధర్ బాబు. లోపాలు అంటే చర్యలు ఉంటాయని, సవరణ చేస్తామని, ఇకపై చిన్న లోపం జరిగినా.. దాడులకు పాల్పడ్డ తీవ్రంగా పరిగణిస్తామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. కేటీఆర్ ఎందుకు ఢిల్లీకి పోతుంటారు అనేది అందరికీ తెలుసు అని, వారి బాధల నుండి బయట పడే పనిలో ఉన్నారు కేటీఆర్ అని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. బట్ట కాల్చి మీద వేసే పనిలో ఉన్నారు బీఆర్ఎస్ పార్టీ నేతలు అని, బీజేపీ .. అన్ని రాష్ట్రాలకు డబ్బులు పంపే ఏటీఎం లాగా ఉందా..? బీఆర్ఎస్ .. పక్క రాష్ట్రాల కి డబ్బులు



పంపలేదా..? అని ఆయన అన్నారు. అవి కూడా బయటకు వస్తాయని, బీఆర్ఎస్.. బీజేపీ ఇద్దరు ఒకటే లైన్ అని, ఉదయం బీఆర్ఎస్.. మధ్యాహ్నం బీజేపీ అదే మాట్లాడుతుందన్నారు. కాంగ్రెస్ నీ ఎదుర్కోలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..'అందుకే ఇద్దరు ఒక్కటయ్యారు.. జనం ఏం బాధ పడటం లేదు.. నా ప్రభుత్వం లేదనే బాధ లో కేసీఆర్ ఉన్నాడు.. 50 వేల ఉద్యోగాలు ఇవ్వడం తప్పా.. ఉచిత బస్సు తప్పా.. 18 వేల కోట్ల పై చిలుకు రుణాలు మాఫీ చేయడం తప్పా.. రాళ్ళు వేసింది ఎవరు.. పిచ్చొళ్లు ఎవరు అనేది విచారణలో తేలుతుంది.. రాళ్ళు ఎవరి చేతులకు ఇస్తున్నారు మీరు.. అధికారులను కొట్టే వరకు వెళ్లి..హరీష్ మాటలు తగదు'అని శ్రీధర్ బాబు అన్నారు.

# నిందితుడి కోసం గాలిస్తున్నాం

- కలెక్టర్ పై దాడి కేసులో 16 మందిని అరెస్ట్
- 57 మందిని అదుపులోకి తీసుకున్నం
- సురేశ్‌ను కీలక వ్యక్తిగా గుర్తించాం
- అతని వెనుక ఎవరున్నారో అరెస్ట్ అయ్యాక తేలుతుంది
- ఐజీ సత్యనారాయణ

**ప్రజానావ, హైదరాబాద్:**

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ మీద దాడి ఘటనలో కీలక వ్యక్తి సురేశ్ అని గుర్తించామని, అతని కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారని ఐజీ సత్యనారాయణ వెల్లడించారు. కలెక్టర్ మీద దాడి ఘటన గురించి ఆయన మాట్లాడుతూ... ఈ ఘటనలో 16 మందిని అరెస్ట్ చేశామని, మరో 57 మంది అదుపులో ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన విచారణ మేరకు మరికొంతమందిని అరెస్ట్ చేసే అవకాశం ఉందన్నారు. ఈ ఘటనపై మూడు కేసులు నమోదు చేశామన్నారు. దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నడూ జరగలేదన్నారు. కలెక్టర్ లగచర్లకు రాగానే ఒక్కసారిగా నినాదాలు చేస్తూ దాడికి ప్రయత్నించారని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరుగుతాయని ముందుగానే గుర్తించిన కలెక్టర్ గ్రామ శివారులో సభను ఏర్పాటు చేశారన్నారు. ఈ ఘటనలో బయటి వ్యక్తుల ప్రమేయాన్ని గుర్తించామన్నారు. సురేశ్‌ను అరెస్ట్ చేశాక అతని వెనుక ఎవరున్నారో తేలుతుందన్నారు. అతని కాల్ డేటాను విశ్లేషిస్తున్నట్లు చెప్పారు.

# సీఎం రేవంత్ కాంగ్రెస్‌ను ముంచుతున్నాడు

- రేవంత్ సొంత నియోజకవర్గంలోనే ప్రజల నుంచి తిరుగుబాటు మొదలైంది
- కాంగ్రెస్ పార్టీని వాడుకుని రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు
- నిజమైన కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారు
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రజానావ, ఖైరతాబాద్:**

సీఎం రేవంత్‌రెడ్డి దిగజారి మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం జగదీష్‌రెడ్డి తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.'కొడంగల్‌లో అధికారులపై జరిగిన దాడి రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి. రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గంలో ప్రజల నుంచి తిరుగుబాటు మొదలైంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ముంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీని వాడుకుని రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారు. కలెక్టర్ మాపైన దాడి జరగలేదని చెప్పారు.ప్రభుత్వం కేసులు ఎందుకు పెడుతోంది. రాష్ట్రంలో మేధావులు కొడంగల్‌కు వెళ్లి రావాలి. కొడంగల్ నియోజకవర్గంలో అధికారులను అడ్డుకోవాలని బీఆర్ఎస్ పిలుపు ఇవ్వలేదు.కొడంగల్ ఘటన వెనుక బీఆర్ఎస్ కుట్ర ఉందని కాంగ్రెస్ అనడంలో ఆశ్చర్యం లేదు. 25సార్లు సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లి ఎవరి కాళ్ళు మొక్కారో ప్రజలకు తెలుసు. ఉదయం రాహుల్ గాంధీ,కె.సి.వేణుగోపాల్ రాత్రి మోదీ,అమిత్ షా కాళ్ళు రేవంత్‌రెడ్డి పట్టుకుంటున్నారు. కేటీఆర్ ఢిల్లికి వెళ్ళింది కాంగ్రెస్ ,బీజేపీ పార్టీల బండారం బయటపెట్టడానికే. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారానికి తెలంగాణ నుంచి రూ. 300 కోట్లు పంపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎంతమంది బీఆర్ఎస్ నేతలకు నోటీసులిచ్చినా సమాధానమిస్తారు'అని జగదీష్‌రెడ్డి తెలిపారు.

# ఫిరాయింపుల కేసుపై హైకోర్టు తీర్పు రిజర్వ్

- సింగిల్ బెంచ్ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లిన అసెంబ్లీ కార్యదర్శి
- అప్పీల్ చేసే అర్హత లేదన్న బీఆర్ఎస్ తరఫు న్యాయవాది
- వాదనలు ముగిసినట్లు వెల్లడించిన సీజే ధర్మాసనం

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఈ కేసులో తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సింగిల్ బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ విచారణకు అర్హత లేనిదని హైకోర్టుకు తెలిపారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సిందేనన్నారు. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం.. విచారణ ముగిసిందని తెలిపింది. కాగా, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకోవాలన్న హైకోర్టు బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే హైకోర్టు జోక్యం తగదని అప్పీల్ చేశారు.

# అమృత్ టెండర్లు అర్హత లేని వాళ్లకు ఇచ్చిందే కేటీఆర్..

- వాటిని రద్దు చేయాలని నేనే చెప్పాను
- మేము టెండర్ పిలవడం వల్ల 65 కోట్లు ప్రభుత్వానికి మిగిలాయి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటి రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. అమృత్ టెండర్లు అర్హత లేని వాళ్లకు ఇచ్చింది కేటీఆర్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. వాటిని రద్దు చేయాలని చెప్పిందే నేను అన్నారు. మేము టెండర్ పిలవడం వల్ల 65 కోట్లు ప్రభుత్వానికి మిగిలాయన్నారు. కేటీఆర్ నీ డిల్లీలో ఎవరు దెక్తరు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఢిల్లీకి వెళ్ళింది గవర్నర్ విచారణ నుండి బయట పడేందుకు అని తెలిపారు. ఈ రేసింగ్ లో.. కంపెనకి పాండ్స్ లోకి మార్చి నిధులు మళ్లించారని తెలిపారు. అది చాలా పెద్ద నేరం అని తెలిపారు. దాంట్లో ఎక్కడ జైల్ కి వెళ్తానో అనే భయం పట్టుకుందని కీలక వ్యాఖ్యలు చేశారు. అమృత్ స్కీమ్



లో ఆయన.. ఇచ్చిన కంపనీ ఎవరిది..? అని ప్రశ్నించారు. ప్రతిమా.. గజా కంపెనీలు కేసీఆర్ సన్నిహితులవే కదా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్.. తన అవినీతి బయటకు వచ్చింది..జైల్ కి పోవాల్సి వస్తుందని.. ఇష్యూ డైవర్ట్ చేస్తున్నాడని తెలిపారు. కలక్టర్ మీద దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్త అని సంచలన వ్యఖ్యలు చేశారు. కలక్టర్ మీద దాడి చేయించి ఇష్యూ డైవర్ట్ చేసే పనిలో ఉందన్నారు.

# నేతన్నలు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం
- హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు

**ప్రజానావ, కరీంనగర్:**

కరీంనగర్ కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, కేటీఆర్ సిరిసిల్ల నేతన్న ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయనను రాజీనామా చేయాలని మేము కోరలేదని, సిరిసిల్లలో దంపతుల అత్మహత్యకి భీమండిలో చేసిన అప్పులతో పాటు ఇల్లు కట్టుకోవడం వల్ల జరిగిన అప్పులు కారణమని మా దృష్టికి వచ్చిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. నేతన్నలు అధైర్యపడవద్దు, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, కేటీఆర్ ఎమ్మెల్యే గా, నేనుఎంపిగా ఉన్న సమయంలో చేనేత సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసామన్నారు. వికారాబాద్ కలెక్టర్ పై దాడి చేయడం బాధకరమని, కావాలని కలెక్టర్ ని తప్పుత్రోవ పట్టించి దాడి చేసారన్నారు. కలెక్టర్ పై దాడి చేయ్యడం ప్రజాస్వామ్యామా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతిలో, న్యాయవ్యవస్థ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చని, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించునట్లు ఉందని ఆయన విమర్శించారు. సర్వేకి వచ్చిన అధికారులకి సమాచార సేకరణలో అడ్డంకులు సృష్టిస్తే చర్యలు తప్పవని, కావాలని బీఆర్ఎస్, బీజేపీ సర్వే ని తప్పుత్రోవ పట్టిస్తున్నారన్నారు మంత్రి పొన్నం. తెలంగాణ ప్రభుత్వం ఎక్స్ రే లాగ సర్వే చేస్తుందని, సర్వేలో అభ్యంతకర అంశాలు ఉంటే చెప్పకండని, కేటీఆర్ ఢిల్లీ కి,అమెరికా కూడా పోవచ్చన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తీ గల్లిలో కుస్తీ అని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ అరెస్టు విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతుందని, కేటీఆర్ ను జైలుకు పంపుతా అనడానికి నేను బండిసంజయ్ ని కాను అని, బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లని ధాన్యం కేటాయించేది లేదని, రైతుల ధాన్యం ప్రభుత్వం కొంటుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. రైతులని వేధిస్తే ఉపేక్షించం. ఢిపల్టర్లని ప్రక్కన బెట్టి రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని, కాటన్ రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు.. కేంద్ర ప్రభుత్వం కాటన్ రైతులకి ఇబ్బందులు లేకుండా కొనాలన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుందామని, బీజేపి వాళ్లు వచ్చి ధాన్యం కొనుగోలు దగ్గర నిరసన తెలిపితే, మేము జిన్నింగ్ మిల్లుల దగ్గరికి వెళ్లి నిరసన పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండన్నారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ 600 బస్సులు కొనుగోలు చేయించాలని ఆలోచన చేస్తుందని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగానే మహిళా శక్తి కాంటీన్లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.



## కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించనున్న ప్రధాని




**ప్రజానావ, హైదరాబాద్:**

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన భారతీయ జన ఔషధి కేంద్రాన్ని (పీఎంబీజేకే) బుధవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. కాచిగూడ రైల్వేస్టేషన్ సహా దేశవ్యాప్తంగా 18 ప్రదేశాల్లో ప్రధాన్ మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలను ప్రధాని రిమోట్ వీడియో లింక్ ద్వారా ప్రారంభించనున్నారు. కాచిగూడ రైల్వేస్టేషన్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొననున్నారు. పీఎంబీజేకే ప్రత్యేక కేంద్రాల ద్వారా ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన మందులను కేంద్ర ప్రభుత్వం అందించనుంది. సమాజంలోని అన్ని వర్గాల వారికి నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని అధికారులు తెలిపారు.

# అధికారులపై దాడి చేస్తే నోరు మెదపని వారు.. అరెస్టులు చేస్తే ఎలా ఖండిస్తారు?



**ప్రజానావ, ఖైరతాబాద్:**

అధికారులపై భౌతికంగా దాడి చేసి గాయపర్చినప్పుడు నోరు మెదపని వారు.. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేస్తే ఖండించడం ఎంత వరకు సరైనదని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ఉద్యోగులపై దాడులు చేస్తే సరైన పద్ధతి కాదన్నారు. వికారాబాద్ జిల్లాలో అధికారులు, ఉద్యోగులపై సోమవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టుగా తెలిపారు. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం రాష్ట్ర డీజీపీ జితేందర్‌ను కలిసి వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో అధికారులపై జరిగిన దాడిపై సమగ్ర దర్యాప్తు జరిపించి దాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందచేశారు. గ్రామంలో ఫార్మా కంపెనీ విషయమై ప్రజాభిప్రాయ

- లగచర్ల దాడిపై సమగ్ర దర్యాప్తు చేయండి
- దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి
- డీజీపీని కోరిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ

సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కడా ప్రత్యేకాధికారి, తహశీల్దార్, ఇతర అధికారులపై కొందరు రైతుల ముసుగులో పథకం ప్రకారమే దాడి చేసినట్టుగా కనిపిస్తుందన్నారు. దాడి చేసిన వారిని, దాడి వెనుకాల ఉన్న వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. దీనిపై డీజీపీ సానుకూలంగా స్పందించారన్నారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తిలేదని.. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్టుగా డీజీపీ చెప్పారని జేఏసీ నాయకులు తెలిపారు. అనంతరం రాష్ట్ర సచివాలయంలోని మీడియా సెంటర్‌లో విలేకరులతో ఛైర్మన్ లచ్చిరెడ్డి, ఇతర నాయకులు మాట్లాడారు. ప్రజా సేవ చేస్తున్న అధికారులపై దాడులు చేసేలా ఉసికొల్పడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లా కలెక్టర్‌నే గ్రామానికి వచ్చినప్పుడు తమ అభిప్రాయాన్ని రైతులు, గ్రామస్తులు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉందన్నారు. కానీ అదే కలెక్టర్ పట్ల దురుసుగా ప్రవర్తించడం, మిగతా అధికారులపై భౌతికదాడులకు దిగడం, వాహనాలను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అధికారులపై భౌతిక దాడులు చేసే సంస్కృతిని ఎవరూ కూడా సహించరన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ ఫూల్‌సింగ్ చౌహాన్, రాధ, తెలంగాణ నిర్మల, చంద్రశేఖర్‌గౌడ్, రాబర్ట్ బ్రూస్, పుష్పలత, తిరుపతి, విజయ్‌కుమార్, హరీందర్‌సింగ్, తదితరు పాల్గొన్నారు.

# నవంబరు 18న తిరుపతిలో కార్తీక దీపోత్సవం



**ప్రజానావ, తిరుపతి:**

పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టిటిడి ఆధ్వర్యంలో నవంబరు 18వ తేదీన తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఇందుకోసం పరిపాలన మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ గా గడ్డం దీక్షిత్ గౌడ్



**ప్రజానావ, జమ్మికుంట:**

జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గడ్డం దీక్షిత్ నియామకమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యూఐ కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా సెక్రెటరీ గా, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా పనిచేసి పార్టీకి మెరుగైన సేవలు అందించారు. ఈ మేరకు పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తనను గుర్తించి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా అవకాశం కల్పించారని తెలిపారు. తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్, పత్తి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, సాయిని రవి, కౌన్సిలర్ దిడ్డి రాము, శ్రీపతి నరేష్, పూదరి శివ, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక పత్రికలపై సొంత రాష్ట్రంలో వివక్ష

**అన్యాయం జరిగితే పోరాటాలకు సిద్ధం**
**హైదరాబాద్‌లో డబ్ల్యూజేఐ రాష్ట్ర సదస్సు**




**ప్రజానావ, హైదరాబాద్:**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన స్థానిక పత్రికల యాజమాన్యాలు రాష్ట్రంలో అంతులేని వివక్షకు గురవుతున్నాయని డబ్ల్యుజేఐ రాష్ట్ర సదస్సు అభిప్రాయపడింది. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి స్థానిక పత్రికల పట్ల సానుభూతి ఉన్నప్పటికీ, వాటి సమస్యలపై సరైన ప్రతినిధ్యం వహించే విషయంలో రాష్ట్ర జర్నలిస్టులకు సుదీర్ఘ కాలం ప్రాతినిధ్య వహిస్తున్నామని చెప్పుకొంటున్న సంఘం వైఫల్యం చెందిందని ఆరోపించింది. తెలంగాణ స్థానిక పత్రికలు యాజమాన్యాలు అక్రిడిటేషన్లు రేట్ కార్డులో వివక్ష... డిమాండ్ల సాధన అంశాలపై బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మంగళవారం హైదరాబాద్ నాగోల్‌లో మంగళవారం రాష్ట్ర సదస్సు విజయవంతంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి స్థానిక పత్రికల యజమానులు, ఎడిటర్లు, పాత్రికేయులు దీనికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. డబ్ల్యూజేఐ గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు సామాజికవేత్త, రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీమనోహర్, వీ 3 న్యూస్, విశ్వంభర పత్రికల అధినేత, పలుస్వచ్ఛంద సంస్థల నిర్వాహకుడు డాక్టర్ కాచం సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. డబ్ల్యూజేఐ అధ్యక్షుడు రాణా ప్రతాప్, ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శులు శివనాద్రి ప్రమోద్‌కుమార్, క్రాంతి, సహ కార్య నిర్వాహక కార్యదర్శి బెజ్జంకి నరేశ్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

**జాతిప్రయోజనాలే లక్ష్యం కావాలి**

జాతి ప్రయోజనాలే లక్ష్యంగా జర్నలిస్టులు పనిచేయాలని మురళీమనోహర్ సూచించారు. పాత్రికేయులు తమ రాతలతో దేశ ఔన్నత్యాన్ని చాటాలన్నారు. కించపరిచేలా, గొప్పదనాన్ని తగ్గించేలా కథనాలు రాయవద్దన్నారు. సమాజంలో వెలుగులు నింపే వృత్తిని స్వచ్ఛందంగా స్వీకరించిన పాత్రికేయుల జీవితాలు చీకట్లో ఉండటం బాధాకరమన్నారు. వారి సమస్యలపై పోరాడేందుకు డబ్ల్యూజేఐ ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఈ సంస్థకు అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

**సంఘాలు ప్రభుత్వాలకు వత్తాసు పలకొద్దు: కాచం**

డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ పాత్రికేయ సంఘాలు ప్రభుత్వాలకు వత్తాసు పలకకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసమే పాటుపడాల్నారు. అప్పుడే ఆ సంఘాలకు , నాయకులకు విలువ, గౌరవం లభిస్తాయన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే వారిలో అత్యంత ముఖ్యులు పాత్రికేయులని, వారు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. వారి సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ చేసే పోరాటాలకు అండగా ఉంటానని అన్నారు. చిన్నా, పెద్ద అని కాకుండా అన్ని పత్రికలను సమంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సంఘాలతో నిమిత్తం లేకుండా అందరు పాత్రికేయుల సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ పాటు పడుతుందని నందనం కృపాకర్ అన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు చేపట్టడమే కాకుండా జిల్లా, మండల స్థాయిలో విస్తరించిన యూనియన్ డబ్ల్యూజేఐ మాత్రమేనని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు.

**ఆ వ్యాఖ్యలు దురదృష్టకరం**

మీడియా అకాడమీ అధ్యక్షుడిగా, జర్నలిస్టుల అక్రిడిటేషన్ల మార్గదర్శకాల రూపకల్పన కమిటీ ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తి, సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలో, అక్రిడిటేషన్లు అమ్మకుంటున్నారని, అవి అంగట్లో సరుకులా మారాయని వ్యాఖ్యానించడం దురదృష్టకరమని, అలాంటి వ్యక్తికి ఆ పదవుల్లో ఉండే నైతిక అర్హత లేదని రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆరోపించారు. జర్నలిస్టు సమాజంలో అనైతిక విధానాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇంతకాలం జర్నలిస్టులను నిర్దేశిస్తూ వచ్చిన సంఘమే కారణమన్నది జగమెరిగిన సత్యమన్నారు.స్థానిక పత్రికల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వంతో ప్రాతినిధ్యం వహించేందుకు తమ సంఘం సిద్ధంగా ఉందని, ప్రభుత్వం ఈ సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుంటుందనేనమ్మకం తమకుందన్నారు.స్థానిక పత్రికలకు ఎలాంటి అన్యాయం జరిగినా, వారితో కలిసి ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని ప్రకటించారు.

**తీర్మానాలివే...**

- తెలంగాణ స్థానిక పత్రికల అక్రిడిటేషన్ల జారీ కోసం ఇంతకాలం అనుసరించిన కేటగిరిల విధానాన్ని తొలగించిపత్రికలన్నిటిని సమదృష్టితో చూడాలని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు లోబడి, ఆయా పత్రికలు ప్రచురించే పేజీల ఆధారంగా అక్రిడిటేషన్లు కేటాయించేందుకు అనువుగా మార్గదర్శకాలు రూపొందించాలని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.
- 12 పేజీలతో వెలువడే పత్రికలకుసమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయంలో కనీసం 8 అక్రిడిటేషన్లు, ప్రచురణ కేంద్రంలో రెండు అక్రిడిటేషన్లు, ప్రతి మండల కేంద్రంలో ఒకఅక్రిడిటేషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.
- అలాగే 8 పేజీలతో వెలువడే పత్రికలకు ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ఆరు అక్రిడిటేషన్లతో పాటు ప్రతి మండల కేంద్రంలో పనిచేసే జర్నలిస్టుకు అక్రిడిటేషన్ సదుపాయం కల్పించాలని కోరింది.
- సీనియారిటీ, పేజీలు, సర్క్యులేషన్ ఆధారంగా స్థానిక పత్రికలకు కల్పించాల్సిన అప్ గ్రేడేషన్ విషయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న జాప్యం పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. గత ఏడేళ్లుగా కొనసాగుతున్న ఈ జాప్యానికి స్వస్తి పలికి, అప్ గ్రేడేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేసింది.
- స్థానిక పత్రికల రేటు కార్డు పెంపుదలలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఎలాంటి పురోగతి లేదని, సమైక్య రాష్ట్రంతో పోలిస్తే రేటు కార్డు ధరలు మరింత తగ్గిపోయాయని ఈ అన్యాయాన్ని సవరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డబ్ల్యూ జే ఐ అభిప్రాయపడింది.
- న్యూస్ ప్రింట్, ప్రింటింగ్ మెటీరియల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఈ పరిస్థితుల్లో స్థానిక పత్రికల యాజమాన్యాలు పత్రికలు ముద్రించడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని సమావేశం అభిప్రాయపడింది. గత పదేళ్లలో పెద్ద పత్రికల టారీఫ్ ధరలు పెంచిన ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి ఊతం ఇచ్చిన చిన్న పత్రికల విషయంలో చూపడం తగదని పేర్కొంది.
- ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక పత్రికలకు వర్గీకృత ప్రకటనలు, భూసేకరణ ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం తెలంగాణ ఏర్పడిన తర్వాత పూర్తిగా నిలిపివేయడం బాధాకరమని పేర్కొంది. స్థానిక పత్రికలు క్లాసిఫైడ్, భూ సేకరణ ప్రకటనలు కేటాయిస్తేబడ్జెట్ తగ్గడంతో పాటు, ఆమేరకు ఖజానాకు సహాయపడుతుందని తెలిపింది.
- స్థానిక పత్రికల ఎంప్యానల్మెంట్ విషయంలో ఏళ్ల తరబడి జాప్యం కొనసాగించడం తగదని, డిపిఆర్ఓ కార్యాలయాలు, సమాచార శాఖ కార్యాలయంలో పత్రికల హాజరు శాతాన్ని బట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారిఎంప్యానల్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేసింది. ఇప్పటివరకు ఎంప్యానల్మెంట్ కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు అన్నింటిని తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేసింది.
- రోజురోజుకు పెరిగిపోతున్న మార్కెట్ ధరలకు అనుగుణంగా స్థానిక పత్రికలకు కేటాయించేప్రకటన రేట్లు సవరించాలని కోరింది. ప్రస్తుతం పది రూపాయల నుండి ఉన్న రేట్లలో మార్పు తీసుకురావలసిన అవసరం ఉందని అభిప్రాయపడింది.
- నివేశన స్థలాల కేటాయింపు, బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకాల్లో పెద్ద పత్రికల జర్నలిస్టులతో సమానంగా, స్థానిక పత్రికల జర్నలిస్టులకు వాటా ఇవ్వాలని కోరింది.
- నివేశన స్థలాల కేటాయింపు సంబంధించి జరిపే సంప్రదింపుల్లో అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేసింది.
- జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలను పెంపొందించడం కోసం రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా, డెస్కు, వీడియో జర్నలిస్టులకు కార్యశాలలు నిర్వహించి,, వారికి ఉపయుక్తమైన సాహిత్యాన్ని ముద్రించాల్సిన బాధ్యతల నుంచి పూర్తిగా వైదొలగిన మీడియా అకాడమీ అధ్యక్షుడు ఇతర వ్యాపకాల్లో మునిగితేలడాన్ని డబ్ల్యూజేఐ ఆక్షేపించింది.

# లగచర్ల ఘటన.. కీలక వ్యక్తి కోసం గాలిస్తున్నాం: ఐజీ సత్యనారాయణ



**ప్రజానావ, వికారాబాద్:**

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో అధికారులపై దాడికి ఘటనలో 16 మందిని అరెస్టు చేసినట్లు ఐజీ సత్యనారాయణ తెలిపారు. మరో 57 మంది అదుపులో ఉన్నారన్నారు. ఇప్పటివరకు సేకరించిన ఆధారాల ప్రకారం మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉందన్నారు. ఈ ఘటనలో సురేశ్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరించినట్లు ఐజీ తెలిపారు. అతని కోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నట్లు చెప్పారు. ఘటనపై మూడు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో గతంలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. లగచర్లకు కలెక్టర్ రాగానే ఒక్కసారిగా నినాదాలు చేస్తూ దాడి చేసేందుకు ప్రయత్నించారన్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతాయని ముందుగానే ఊహించి కలెక్టర్ ప్రజలతో మాట్లాడేందుకు వీలుగా గ్రామ శివారులోనే టెంట్లు వేసి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఘటనకు సంబంధించి బయట వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు భావిస్తున్నామని తెలిపారు. సురేశ్‌ని అరెస్టు చేసిన తర్వాత అతని వెనుక ఎవరున్నారనే దానిపై స్పష్టత వస్తుందన్నారు. అతని కాల్ డేటాను విశ్లేషిస్తున్నామని పేర్కొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ

**ప్రజానావ, రాజన్న సిరిసిల్ల:**

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పలు వైద్య పోస్ట్ లు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ప్రాంతీయ ఆసుపత్రిలోని సర్జన్, ఫిజీషియన్, పిడియాట్రీషియన్, గైనకాలజిస్ట్, మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఫిజీషియన్, గైనకాలజిస్ట్ పోస్టులకు అభ్యర్థులు గైర్హాజరు కాగా, మిగిలిన పోస్టులకు అర్హులైన వారిని ఎంపిక చేసినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.వసంత రావు తెలిపారు.

ఈ ఇంటర్వ్యూలలో అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్, డీఎంహెచ్ఓ డా.వసంత రావు, డీసీహెచ్ఎస్ డా.పెంచలయ్య, డీఎస్పీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## సకాలంలో సర్వే పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ



జిల్లాలో 26 శాతం సర్వే పూర్తి
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ప్రజానావ, సిరిసిల్ల:**

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ జిల్లాలో సకాలంలో పూర్తి చేసేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, ప్రతి రోజు నిర్దిష్ట లక్ష్యం మేరకు ఇండ్ల సర్వే జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్ష నిర్వహించారు.సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులు, చేపట్టాల్సిన చర్యలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 1531 ఈబీ బ్లాక్ లలో 1 లక్షా 92 వేల 432 ఇండ్లలో సర్వే చేపట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు మొత్తం 49 వేల 918 ఇండ్లలో (26 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట, ముస్తాబాద్ ,ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి మండలాల్లో సర్వే నిర్వహణలో వేగం పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు సకాలంలో ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. మండలాల్లో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ లతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, టీచర్ల స్థానం లో రిజర్వ్ సిబ్బంది వాడుకొని సర్వే వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి స్వచ్ఛందంగా మాత్రమే సమాచారం తీసుకోవాలని ఎక్కడ ఎటువంటి సమాచారానికి బలవంతం చేయవద్దని కలెక్టర్ సూచించారు. సర్వే కారణంగా ఎటువంటి పథకాలు కోల్పోమని ప్రజలకు భరోసా కల్పించాలని, అపోహలు తొలగిస్తూ ప్రజల నుంచి సమాచారం సేకరించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వేములవాడ, సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేశర్ , వెంకట ఉపేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా చూడాలి





సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఆకస్మిక తనిఖీ

**ప్రజానావ, సిరిసిల్ల:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ 17వార్డ్, 28వ వార్డ్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో భాగంగా తీసుకుంటున్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సమాచారం ఇవ్వడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పలు గృహాల వాసులను వివరాలు అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో తు.చ. తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు.సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాల వివరాలు సేకరణ సమగ్రంగా సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వేను అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సమాచారాన్ని అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తనిఖీలో ఎన్యూమరేటర్లును, సూపర్వైజర్లు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్‌లు స్పష్టంగా రాశారా, ఫార్మాట్ లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపు సకాలంలో జరిగేలా చర్యలు

**ప్రజానావ, సిరిసిల్ల:**

జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం, రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలింపు తదితర అంశాల పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు.

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,**

సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 1488 మంది రైతుల నుంచి 107 కోట్ల 86 లక్షల విలువ చేసే 46 వేల 490 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 336 మంది రైతులకు 995 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి 2 కోట్ల 30 ఒక లక్ష నిధులు చెల్లించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంలో రాష్ట్రంలోనే సిరిసిల్ల జిల్లా 5వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టం పోయే అవకాశం ఉందని , ఈ నేపథ్యంలో ధాన్యం తరలింపు అలసత్వం వహించ వద్దని అన్నారు. ధాన్యం తరలింపు కోసం ఎక్కడ వాహనాల సమస్య ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర వాహనాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.



- ధాన్యం తరలింపు వాహనాలు ఎక్కడ 6 గంటల మించి ఉండవద్దు
- సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేయాలి
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ధాన్యం తరలింపు కేటాయించిన వాహనాలు ఎక్కడ 6 గంటల కంటే ఎక్కువ ఆగడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు ధాన్యం దింపడంలో ఎక్కడైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే ఇంటర్మీడియట్ గోదాములకు ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు వాహనాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు. 300 క్వింటాళ్ల ధాన్యం కంటే అధికంగా కొనుగోలు చేసిన కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా ధాన్యం డబ్బులు లభించేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు. గంభీర్ రావు పేట్, ఇల్లంతకుంట, ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట, తంగాళపల్లి మండలాల్లో రైస్ మిల్లులకు ఇంచార్జి కేటాయించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ ,డి.ఆర్.డి. ఓ. శేషాద్రి , డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై రజిత, డి.సి.ఓ. రామకృష్ణ , డి.ఎం.సి. మెప్మ రాజేశం , డి.సి.ఎం.ఎస్. సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## దాడుల సంస్కృతిని ఖండిస్తున్నాం

**మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్**

**ప్రజానావ, జుక్కల్:** వికారాబాద్ జిల్లాలో జిల్లా అధికారులపై జరిగిన దాడుల సంస్కృతి సరైంది కాదని కామారెడ్డి జిల్లా, మద్నూర్ మండలం మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సోమవారం వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల లో ఫార్మా కంపెనీలకు భూ సేకరణ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, తహసిల్దార్, రెవెన్యూ అధికారులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మద్నూర్ మండల తహసీల్దార్ ఎండీ ముజీబ్ అన్నారు. దాడిని నిరసిస్తూ..మంగళవారం మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు బ్లాక్ రిబ్బన్ ధరించి సిబ్బందితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరసనలు శాంతియుతంగా చేయాలని హితవు పలికారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉన్న అధికారులకు చెప్పాలని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందికి రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వికారాబాద్ లో రెండో రోజు ఆటల పోటీల ధూంధాం

- **అంబరాన్నంటిన విజేతల సంబరాలు**
- **విద్యార్థుల కేరింతలతో మార్మోగిన మైదానాలు**
- **విజేతలను అభినందించిన ప్రిన్సిపల్ శ్రీమతి రమాదేవి**

**ప్రజానావ, వికారాబాద్:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల శివారెడ్డి పెట్ (అనంతగిరిపల్లి), వికారాబాద్ లో జరుగుతున్న పదవ జోనల్ మీట్ రెండవ రోజుకు చేరుకున్నాయి. ఆటలలో విజేతల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆటల వివరాల్లోకి వెళితే వాలీబాల్ లీగ్ మ్యాచ్లలో అండర్ 17 పూల్ ఏ విభాగంలో ఇబ్రహీంపట్నం వర్సెస్ శంషాబాద్ ఆటలో పాల్గొనగా విజేత ఇబ్రహీంపట్నం నిలిచింది. పూల్ బి విభాగంలో కొడంగల్ వర్సెస్ చిల్కూర్ జట్లు పాల్గొనగా కొడంగల్ విజేతగా నిలిచింది. హయత్ నగర్ వర్సెస్ పరిగి జట్లు పాల్గొనగా పరిగి విజేతగా నిలిచింది. అండర్ 19 విభాగంలో కందుకూరు వర్సెస్ ఐఐటీ గౌలిదొడ్డి జట్లు పాల్గొనగా కందుకూరు జట్టు విజేతగా నిలిచింది. షార్ట్ పుట్ అండర్ 17 విభాగంలో పెద్దముల్ పాఠశాల చెందిన శివ ప్రసాద్ మొదటి స్థానంలో కొందుర్గు ద్వితీయ స్థానంలో, శివారెడ్డి పెట్ పాఠశాల చెందిన ఏ సత్యనారాయణ తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. డిస్కస్ త్రో అండర్ 17 విభాగంలో శివారెడ్డి పెట్ పాఠశాల చెందిన ఏ సత్యనారాయణ మొదటి స్థానం, పెద్దేముల్ పాఠశాల చెందిన వి నందు వర్ధన్ ద్వితీయ స్థానం, చిలుకూరు పాఠశాల చెందిన పి శ్రావణ్ తృతీయ స్థానంలో నిలిచారు. రన్నింగ్ అండర్ 17 విభాగంలో 1500 మీటర్లలో, శివారెడ్డి పెట్ పాఠశాల చెందిన ఎన్ మహేష్ మొదటి స్థానం, కోడింగ్ అకాడమీ పాఠశాల చెందిన ఆర్ ధనుష్ ద్వితీయ స్థానం, పరిగి పాఠశాల చెందిన ఆర్ శివ తృతీయ స్థానంలో నిలిచారు రన్నింగ్ అండర్ 17, 800 మీటర్ల విభాగంలో ఇబ్రహీంపట్నం పాఠశాల విద్యార్థి వీ బన్నీ మొదటి స్థానం, పరిగి విద్యార్థి ఆర్ శివ ద్వితీయ స్థానం, కందుకూర్ విద్యార్థి కే చరణ్ తృతీయ స్థానం సాధించారు. అండర్ 19, 800 మీటర్స్ విభాగంలో శివారెడ్డి పేట్ పాఠశాల చెందిన వై వంశీ మొదటి స్థానం, పరిగి పాఠశాల చెందిన ఆర్ శివ ద్వితీయ స్థానం, శంషాబాద్ పాఠశాలకు చెందిన వై వెంకటేష్ తృతీయ స్థానం సాధించారు. 1500 మీటర్స్ విభాగంలో శివారెడ్డి పెట్ పాఠశాల చెందిన వై వంశీ మొదటి స్థానం సాధించగా, శివారెడ్డి పెట్ పాఠశాల చెందిన డి ఆకాష్ ద్వితీయ స్థానం, చిలుకూరు పాఠశాల చెందిన పి అరుణ్ తృతీయ స్థానాన్ని సాధించారు. డిస్కస్ త్రో అండర్ 19 విభాగంలో పరిగి పాఠశాల చెందిన వై శ్రీకాంత్ మొదటి స్థానం, రంజిత్ పెద్దముల పాఠశాల చెందిన విద్యార్థి రెండవ స్థానం, పరిగి పాఠశాల చెందిన ఆర్ హరి తృతీయ స్థానంలో నిలిచారు. హ్యాండ్ బాల్ అండర్ 17 విభాగంలో శివారెడ్డి పెట్ వర్సెస్ ఇబ్రహీంపట్నం జట్లు పాల్గొనగా 7:4 స్కోరుతో విజేతగా నిలిచి టైటిల్ ని కైవసం చేసుకుంది. కందుకూర్ వర్సెస్ హయత్ నగర్ జట్లు మూడు రెండు స్కోర్ తో హయత్ నగర్ విజేతగా నిలిచి సెమీస్కు చేరుకున్నది. పెద్దముల్ వర్సెస్ శంషాబాద్ జట్లు పాల్గొనగా శంషాబాద్ జట్టు 6:4 స్కోర్ తో గెలుపొంది సెమీస్కు చేరుకున్నది. కోకో అండర్ 14 విభాగంలో కందుకూర్ వర్సెస్ కొందుర్గు జట్లు పోటీ పడగా కొందుర్గు గెలిచి క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నది. చిల్కూర్ శివారెడ్డి పేట్ జట్లు పోటీ పడగా శివారెడ్డి పెట్ విజేతగా నిలిచి క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నది. అండర్ 19 విభాగంలో హయత్ నగర్ వర్సెస్ శివారెడ్డి పెట్ జట్లు పోటీ పడగా శివారెడ్డి పెట్ విజేతగా నిలిచి ఫైనల్ కు చేరుకున్నది. అండర్ 19 విభాగంలో పరిగి చిల్కూర్ జట్లు పోటీలో పాల్గొనగా పరిగి చెట్టు విజేతగా నిలిచి ఫైనల్ కు చేరుకున్నది.







## పక్కగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే


- **లోటు పాట్లు లేకుండా నిర్వహించాలి**
- **అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి**

**ప్రజానావ, శామీర్ పేట:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కగా నిర్వహించాలని అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి అధికారులను కోరారు. మంగళవారం మండలం లోని అలియాబాద్ గ్రామంలో సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వేను ఇంటింటి తిరిగి సేకరించేందుకు ఏర్పాట్లు చేసిందని ఈ సర్వేలో ప్రజలు తప్పకుండా పాల్గొని సర్వే చేసే అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కొందరు ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాల్తేసేందుకు గాను సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని అన్నారు. డెబ్బై సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు ఇలాంటి సర్వే దేశంలో ఎక్కడ జరగలేదని గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రకటించిందని ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నేడు సర్వే చేపడుతుందని అన్నారు. ఈ గ్రామ మాజీ వార్డు సభ్యుడు కనకల లింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా దిశా కమిటీ మెంబర్ గా వడ్ల నందు నియామకం

**ప్రజానావ, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ సభ్యులుగా మంగళవారం వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందును నియమించారు. ఈ అవకాశం కల్పించిన భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, బీజేపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి కి పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిరోజు జరిగిన దిశా కమిటీ సమావేశంలో ధారూర్ మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రం కచ్చితంగా ఏర్పాటు చేయాలని కోరారు.



## లాగచెర్ల లో జిల్లా అధికారులపై దాడి హేయకరం

**సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ మహిపాల్**

**ప్రజానావ, వికారాబాద్:** లాగచెర్ల లో జిల్లా అధికారులపై దాడి హేయమైన చర్య అని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ మహిపాల్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉండే కంపెనీలు నిర్మాణాలు చేపట్టరాదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి బలవంతపు భూ సేకరణ చేయవద్దని హితవుపలికారు. 2013 భూ నిర్వాసితుల చట్టం ప్రకారం రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్దేశ్యపూర్వకంగానే దాడి

- **లగచర్ల లో జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి హేయమైన చర్య**
- **తీవ్రంగా ఖండిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య**

**ప్రజానావ, వికారాబాద్:**
లగచార్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి లో బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశాపూర్వకంగా సహకరించారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. రైతులతో మాట్లాడటానికి తీసుకెళ్లి జిల్లా స్థాయి అధికారులపై దాడికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులు సురేష్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ సూచనలతోనే దాడులు జరిగాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో రోజురోజుకు బీఆర్ఎస్ ఉనికి కోల్పోవడంతోనే ఇలాంటి దాడులకు ఆద్యం పోస్తున్నారని, ప్రజలు తగిన బుద్ధి చెప్తారు అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చాలా సందర్భాలలో రైతుల నుండి భూసేకరణ చేసినప్పటికీ ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని, ఈ సంఘటన చాలా బాధాకరమని ఎమ్మెల్యే కాల యాదయ్య తెలిపారు.



## నేడు రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజానావ, వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలోని బీసీ కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, బీసీ కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, ప్రజా ప్రతినిధుల నుంచి పార్టీలు, ప్రజల నుంచి అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను బుధవారం ఉదయం 10.30 గంటలకు రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ ఆవరణలో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావు, బి.సైదులు ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయసేకరణ జరపనున్నారని కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కులాల స్థితి గతుల పై డేడికేటేడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత, నమోదుకాని అసోసియేషన్ల నుండి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను సంబంధిత విషయాలను డేడికేటేడ్ కమిషన్ ముందు హాజరై తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.



## ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయాలి




**ప్రజానావ, వికారాబాద్:**

ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ కొండ విశ్వేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, చేవెళ్ల, తాండూర్ శాసన సభ్యులు కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను అందజేస్తుందన్నారు. wకేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను మూడు నెలలకోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లకు ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త వాటికి ప్రతిపాదనలు ఇవ్వకుండా మరమ్మతులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. ఉజ్వల పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిల్లోని పనులు చేపట్టాలని సూచించారు. పర్యాటక కేంద్ర అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో భాగంగా అమృత్ పథకం కింద రైల్వే స్టేషన్ కు సంబంధించిన పనులకు కొంత నిధులను కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చైర్మన్ సూచించారు. బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. నీరు పడని బోర్లను వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ కింద నిర్మాణాలు చేపట్టిన మరుగుదొడ్ల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ లను వివరాలు అడిగి తెలుకున్నారు. అంగన్వాడీ కి పక్కా భవనాలు వుండేలా చర్యలు తీసుకోవాలని దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ సూచించారు. పోషణ అభియాన్ కింద అంగన్వాడీ లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక ఆహారంతో పాటు బాలామృతాని అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భాగంగా పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, విద్యుత్ , మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, భూగర్భ జలాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, నామినేటెడ్ సభ్యులు వడ్ల నందు, రాజశేఖర్, జానకిరామ్, లలిత, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, విక్రమ సింహ్మా రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును సీఎం విరమించుకోవాలి

- **అమాయక రైతులను అరెస్టు చేయవద్దు**
- **పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ**

**ప్రజానావ, వికారాబాద్:**


ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లగాచర్ల ప్రాంతా రైతుల మనోభావాలను దెబ్బతీయకుండా పంతాలకు పట్టింపులకు పోకుండా ఫార్మా కంపెనీని విరమించుకోవాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపీ డీకే అరుణ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ కలెక్టర్ పై దాడి చేయడం విచారకరమని బాధాకరమని దాడిని ఖండిస్తున్నట్లుగా తెలిపారు. ఫార్మా కంపెనీకి కావలసిన భూమి రైతులు ఇవ్వడానికి సుముఖంగా లేరని తెలిపారు గతంలో కూడా ఫార్మా వద్దు వ్యవసాయం ముద్దు అని రైతులు చేపట్టిన ధర్నాను కూడా తాను మద్దతు తెలిపినట్లుగా పేర్కొన్నారు. అంతేకాక ఈ ఫార్మా కంపెనీకి దశలివారీగా భూమి రైతుల నుంచి తీసుకోవడానికి ప్రభుత్వం పూనుకుందని అన్నారు. మూడు గ్రామాలలో ఉన్న వారందరూ ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారిని అక్కడున్న రైతులకు ఫార్మా కంపెనీలు ఇలాంటివి పెద్ద ఎత్తున విషయం ఏమి తెలియదని అన్నారు. తమకు ఫార్మా కంపెనీలు వస్తే ఉద్యోగాలు వస్తాయని నమ్మశక్యంగా లేదని రైతులు తెలిపారని అన్నారు. ఇవన్నీ తెలుసుకున్న ముఖ్యమంత్రి ముందస్తుగానే తన నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో ముందస్తుగా రైతుల మనో బావలను తెలుసుకోవాలని అన్నారు. పంతాలకు పట్టింపులకు పోకుండా ఫార్మా కంపెనీ నీ విరమించుకోవాలని అన్నారు ఇకనైనా ముఖ్యమంత్రి తన నియోజకవర్గంలో రైతుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని విరమించుకోవాలని తెలిపారు అదేవిధంగా. దాడి ఘటనను కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్లు దాడికి పాల్పడిన వారిని గుర్తించి వారిని కూడా కఠినంగా శిక్షించాలని అన్నారు.అంతేగాని అమాయక రైతులను బలి చేయవద్దని పేర్కొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**ప్రజానావ, శామీర్ పేట :**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని వజ్రెష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముదుచింతల పల్లి గ్రామానికి చెందిన బర్రె మల్లేష్ అనారోగ్యంతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొంది వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి వైద్య ఖర్చులకోసం దరఖాస్తు చేసుకోగా నేడు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ 60 వేల చెక్కును అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాకల రాజేంద్రప్రసాద్, జెరిపోతుల నర్సింహా, గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ భూపాల్ రెడ్డి, మేడిపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# వరుస హత్యలు చేసింది సైకో కిల్లర్

- అవసరం కోసం అప్పుడప్పుడు దొంగతనాలు
- ఒంటరిగా రైలు ప్రయాణికులే అతడి టార్గెట్
- ఇదివరకే పలుమార్లు జైలుకు వెళ్లిన మారని తీరు
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**ప్రజానావ, మెదక్:**

వరుస హత్యలు చేస్తున్న సైకో కిల్లర్ ను మెదక్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలో గత నెల జరిగిన వరుస హత్యలతో తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్ లోతైన దర్యాప్తు చేపట్టారని అన్నారు. ఈ విచారణలో చిన్న శంకరంపేట్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన వట్టెం మల్లేష్ ను నిందితుడిగా గుర్తించారు. ఈ నిందితుడు పాత నేరస్తుడుగా పలు సార్లు జైలు కు సైతం వెళ్లినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన నర్సయ్య ను 2013 లో మొదటి హత్య చేసి జైల్ కు వెళ్ళగా, మరో కేసు లో 2017 లో జైలు లో 2019 వరకు చర్లపల్లి జైలులో శిక్షను అనుభవించాడని అన్నారు. చర్లపల్లి నుండి నిజామాబాద్ వరకు రైల్ ప్రయాణం చేస్తూ చిన్న దొంగతనాలు చేస్తూ చేస్తున్నట్లు తెలిపారు. చిన్న శంకరంపేట లో గత నెల 24 న హాస్పిటల్ వద్ద మద్యం తాగి కామారెడ్డి జిల్లా వాస్తవ్యుడు నవీన్ హత్య చేసినట్లు, అలాగే అదే మండలం అనంత పద్మనాభ స్వామి గుట్ట బస్టాండ్ వద్ద నిజామాబాద్ జిల్లా వాస్తవ్యుడు కొమీరే స్వామి అదే తరహాలో పెట్రోల్ పోసి తగుల బెట్టినట్లు నేరస్తుడు తన నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. దీపావళి రోజున రైల్ లో కే.రమేష్ కుమార్ అనే యువకున్ని సుత్తె తో తల పగుల గొట్టి హత్య యత్నం చేసి బంగారు ఆభరణాలు దొంగలిచగా అతను కోమా లో ఉన్నట్లు తెలిపారు. సెప్టెంబర 11 న రైల్ లో ఉతుకురి అశోక్ లాప టైప్ దొంగిలించాడని, నిందితుడు వద్ద నుండి దొంగిలించిన సొత్తు ను హత్య కు సుత్తి వంటి వస్తువులను స్వాధీన పరుచుకున్నామన్నాట్లు తెలిపారు. దొంగలించిన సొత్తు ను నిందితుడి సోదరుడు రమేష్ వద్ద రికవరీ చేసినట్లు అతనిని సైతం రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్, కానిస్టేబుల్స్ ను ఎస్పి అభినందించారు.





## విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

- చనిపోయిన విద్యార్థినికి న్యాయం చేయాలి
- ఏబీవీపీ మెదక్ నగర కార్యదర్శి అనిల్

**ప్రజానావ, మెదక్:**

బాసర ట్రిపుల్ ఐటీ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కి న్యాయం చేయాలని ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని మెదక్ నగర కార్యదర్శి అనిల్ అన్నారు. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రం రాందాస్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మెదక్ నగర కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ నిర్మల్ బాసర త్రీపుల్ ఐటీ పియూసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శించేందుకు వెళితే ఏబీవీపీ నాయకులు అడ్డుకున్నారని అన్నారు. విద్యార్థినికి న్యాయం చేయకుండా న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులకు అక్కడున్న యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని, సెక్యూరిటీలు పెట్టి కనీసం విద్యార్థులను చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతో బాధాకరం అన్నారు. గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకుల పై దాడి చేయించారని, ఇలా బాసర త్రీబుల్ ఐటీ విద్యార్థులు ప్రాణాలు వారానికి ఒకటి పోయిన కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం బాసర ట్రిపుల్ ఐటీ లో జరుగుతున్న ఆత్మహత్యలకు బాధ్యత వహించి విద్యార్థి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు





## కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

**ప్రజానావ, తూప్రాన్:**

వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులపై దాడి జరగడం హేయమైన చర్య అని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ కార్యవర్గ సంఘాల పిలుపుమేరకు మంగళవారం తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మాసిటీ కోసం ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన కలెక్టర్ ,రెవెన్యూ అధికారులపై దాడి చేయడానికి నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో ఆర్డిఓ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు.



## ఎంఈవోకు ఆత్మీయ వీడ్కోలు

**ప్రజానావ, దౌల్తాబాద్:**

పదేళ్లపాటు దౌల్తాబాద్ మండలానికి ఎంఈఓ గా బండి నరసమ్మ పాఠశాలలో విద్యార్థులకు విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఎంఈఓ గజ్జెల కనకరాజు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని హైమద్ నగర్ గ్రామ ఎంబీఆర్ ఫంక్షన్ హాల్లో బదిలీపై వెళ్లిన ఎంఈఓ బండి నరసమ్మకు మండల వనరుల కేంద్రం సిబ్బంది ఉపాధ్యాయుల ఆధ్వర్యంలోఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బండి నరసమ్మ మాట్లాడుతూ. ఉపాధ్యాయ వృత్తి అనేది అతి పవిత్రమైనదని మండలంలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించి భావితరాలకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో సిఆర్పీలు , మాయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రజానావ, జగదేవ్ పూర్ :**

జగదేవ్ పూర్ మండలం అలీ రాజ్ పేట గ్రామంలో విశ్వతేజ కాటన్ కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. అనంతరం గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 6 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సీసీ కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వం ఇచ్చిన గిట్టుబాటు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, జగదేవపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలకు ఆహ్వానం

**ప్రజానావ, చేగుంట:** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు చేగుంట మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్ లో జరిగే అండర్ 14 బాల బాలికల రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు సిద్దిపేటలోని కలెక్టర్ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.అల్లి నరేష్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరం

**తొగుట సీఐ లతీఫ్**

**ప్రజానావ, దౌల్తాబాద్:**

గ్రామాల్లో ప్రజల రక్షణకు, జరుగుతున్న నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యమని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామ అంబేద్కర్ చౌరస్తా వద్ద తొగుట సిఐ లతీఫ్ సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా , దేవాలయాల్లో జరుగుతున్న దొంగలను కట్టడి చేయడానికి సీసీ కెమెరాలు నిరంతరం పని చేస్తాయి అన్నారు. ప్రజల సహకారంతో మండలంలోని ఇతర గ్రామాల్లో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్దీప్, కానిస్టేబుల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్ పాత్ లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**

**ప్రజానావ, తూప్రాన్:**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రంలోని రోడ్డు పక్కన ఉన్న ఫుట్ పాత్ ను దుకాణదారులు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు .ఆయన మాట్లాడుతూ... దుకాణాల్లో ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ కవర్లను వాడవద్దన్నారు.పూట్ పాత్ అనేది కేవలం కాలినడకన వెళ్లే ప్రజల సౌకర్యార్థం నిర్మించారన్నారు ఫుట్పాత్ని ఆక్రమించి దుకాణదారులు వస్తువులను కానీ బోర్డులను కాదు పెడితే వాటిని సీజ్ చేసి మున్సిపల్ కార్యాలయానికి తరలిస్తామన్నారు. దుకాణాల ముందు ఎలాంటి సామాగ్రి ఉన్న తొలగించాలన్నారు. పట్టణం లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేపడతమని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్ పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ప్రజానావ, తూప్రాన్:**

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగనియ్యవద్దని తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం తూప్రాన్ మండలంలోని వెంకటాయ పల్లి గుండ్రెడ్డిపల్లి లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే కొనుగోలు చేసి వడ్లను లారీలలో మిల్లులకు తరలించాలను కొనుగోలు సెంటర్ల ఇన్చార్లకు తెలిపారు.



## సర్వేలో ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇవ్వాలి

**ప్రజానావ, మెదక్:**

సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణలో భాగంగా ఉపాధ్యాయులకు తగినంత స్వేచ్ఛ ఇవ్వాలని పీఆర్టీయూ టీఎస్ హవేలీ ఘనపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ సమగ్ర సర్వే నిర్వాహణలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎంపీడీవో కి వివరించి రోజు వారి టార్గెట్లు పెట్టకుండా తగిన స్వేచ్ఛ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. సమగ్ర సర్వే నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని ఎంపీడీవో కి తెలియజేయడం జరిగిందని అన్నారు. తక్కువ కుటుంబాలను సర్వే చేసిన ఉపాధ్యాయులను రెడ్ మార్కుతో చూపించడం వల్ల ఉపాధ్యాయులు ఒత్తిడి కి గురవుతున్నారని, అలా కాకుండా మీకు ఎదురవుతున్న సమస్యలను అధిగమిస్తూ సర్వే నిర్వహించేందుకు సూచనలు చేస్తే బాగుండేదని ఎంపీడీవో కి వివరించడం జరిగిందని అన్నారు. ఇందుకు ఎంపిడిఓ కూడా సానుకూలంగా స్పందిస్తు గడువు లోగా పూర్తి చేయాలని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజానావ, జగదేవ్ పూర్:** జగదేవ్ పూర్ నబీనగర్ లో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన కొంపెల్లి ఐలమ్మ కుటుంబాన్నికి మంగళవారం తాజా మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి 50 కేజీల సన్న బియ్యం, అలాగే తాజా మాజీ వార్డు సభ్యులు సడాల కరుణాకర్ రూ.5వేలు ఆర్థికసాయం మృతురాలి కుటుంబానికి అందజేశారు. వారితో తాజా మాజీ కోఆప్షన్ ఇక్బాల్, మాజీ ఉపసర్పంచ్ బింగి మల్లేశం, తాజా మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య,గంధం శ్రీను, మచ్చ నర్సయ్య, బింగి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులపై దాడి సిగ్గుచేటు

**ప్రజానావ, గజ్వేల్:**



పేదల సంక్షేమమే లక్ష్యంగా సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ సిబ్బందిపై దాడులు సిగ్గుచేటని, అయితే లగ్ చర్ల సంఘటనలో దాడి చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ లో మంగళవారం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు లింగం, రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రకళ, తహశీల్దార్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా, బొమ్మరాసిపేట్ మండలం, లాగ్ చెర్ల వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఫార్మా విలేజ్ ఏర్పాటుకు భూ సేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహించడానికి వెళ్లిన కలెక్టర్, కొడంగల్ అభివృద్ధి అథారిటీ అధికారి, తహసిల్దార్ తదితరులపై దాడి చేయడం, వాహనాలు ధ్వంసం చేయడం ఎంత మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించి నిందితులను కఠినంగా శిక్షిస్తేనే అధికారులు స్వేచ్ఛగా సేవలందిస్తారని, పనిచేయగలుగుతారని స్పష్టం చేశారు. ప్రత్యేక రక్షణ కలిగిన జిల్లా కలెక్టర్, పోలీసు సిబ్బందితో వెళ్లిన ఇతర అధికారులపై విచక్షణారహితంగా దాడులు జరిపి భయభ్రాంతులకు గురి చేసిన వారిని వదిలిపెట్టొద్దని, ఏకంగా కలెక్టర్ పైనే దాడి జరగగా, మరి సాదారణ ఉద్యోగి పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం చేయాలంటేనే పరిస్థితి అధ్వానంగా మారిందని, మరోవైపు భయమేస్తోందని అన్నారు. రాజకీయ ప్రేరేపిత చర్యలతోనే ఉన్నతాధికారులపై దాడి జరిగినట్లు భావిస్తుండగా, తాము ప్రజలు, ప్రభుత్వం, నాయకులకెవరికి వ్యతిరేకం కాదని తెలిపారు. విధి నిర్వహణలో రాత్రనక, పగలనక ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేస్తున్న ఉద్యోగులను వేధించడం, ఇబ్బందులకు గురిచేయడం, దాడులు చేయడం తగదని, మరీ మహిళా ఉద్యోగుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని, నిన్న జరిగిన సంఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు రాజశేఖర రెడ్డి, భరత్, బిలాల్, శ్రవణ్, కృష్ణ, శ్రీధర్, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీమిండియాకు పరీక్ష

- ఆత్మవిశ్వాసంతో సౌతాఫ్రికా
- నేడు మూడో టి20
- రాత్రి 8.30 గంటల నుంచి స్పోర్ట్ 18 ఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం




**సెంచూరియన్:**

భారత్‌సౌతాఫ్రికా జట్ల మధ్య బుధవారం కీలక పోరు జరగనుంది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరు జట్లు చెరో విజయం సాధించి 11తో సమంగా నిలిచాయి. సెంచూరియన్ వేదికగా జరిగే మూడో టి20లో గెలిచి సిరీస్‌లో ఆధిక్యాన్ని అందుకోవాలనే లక్ష్యంతో రెండు జట్లు ఉన్నాయి. తొలి టి20లో భారత్ జయకేతనం ఎగుర వేయగా, రెండో టి20లో ఆతిథ్య సౌతాఫ్రికా జట్టు విజయం సాధించింది. దీంతో మూడో టి20 ఇరు జట్లకు కీలకంగా మారింది. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బౌలర్లు, బ్యాటర్లు ఇరు జట్లకు అందుబాటులో ఉన్నారు. దీంతో ఈ మ్యాచ్ ఆసక్తికరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

**అభిషేక్ ఈసారైనా..**

వరుసగా రెండు మ్యాచుల్లో విఫలమైన యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కనీసం ఈ మ్యాచ్‌లోనైనా మెరుగ్గా రాణించాల్సిన అవసరం ఉంది. తొలి రెండు టి20లలో అభిషేక్ ఘోర వైఫల్యం చవిచూశాడు. ఇక మొదటి టి20లో కళ్లు చెదిరే శతకం సాధించిన సంజు శాంసన్ రెండో మ్యాచ్‌లో ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. ఇలాంటి స్థితిలో సంజు కూడా ఈ మ్యాచ్‌లో తన బ్యాట్‌కు పనిచెప్పక తప్పదు. రెండో మ్యాచ్‌లో భారత్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. మూడో టి20లోనైనా భారీ స్కోరు సాధించక తప్పదు. ఓపెనర్లు శుభారంభం అందిస్తే తర్వాత వచ్చే బ్యాటర్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడే అవకాశం ఉంటుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా రెండో టి20లో నిరాశ పరిచాడు. ఈసారి మాత్రం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా భారీ ఇన్నింగ్స్ ఆడాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన సూర్యకుమార్ చెలరేగితే భారత్‌కు ఎదురే ఉండదు. హార్దిక్ పాండ్య, రింకు సింగ్, అక్షర్ పటేల్ తదితరులు కూడా తమ తమ బ్యాట్‌లకు పని చెప్పక తప్పదు. రింకు సింగ్‌పై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. అయితే అతను మాత్రం రెండు మ్యాచుల్లోనూ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోయాడు. కీలకమైన మూడో టి20లోనైనా అతను రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హార్దిక్ పాండ్య కూడా తన బ్యాట్‌ను ఝులిపించక తప్పదు. రెండో టి20లో హార్దిక్ ధాటిగా ఆడలేక పోయాడు. అతని బ్యాటింగ్ నత్తను తలపించింది. హార్దిక్ తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగాల్సి ఉంది. అక్షర్ పటేల్ కూడా మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచక తప్పదు. బౌలింగ్‌లో మాత్రం భారత్ బాగానే రాణిస్తోంది. వరుణ్ చక్రవర్తి అద్భుత బౌలింగ్‌తో అలరిస్తున్నాడు. రెండో టి20లో వరుణ్ అసాధారణ బౌలింగ్‌ను కనబరిచాడు. అర్ష్‌దీప్, రవిబిష్ణోయ్, అక్షర్ తదితరులతో భారత బౌలింగ్ చాలా బలంగా ఉంది. సమష్టిగా రాణిస్తే ఈ మ్యాచ్‌లో గెలవడం టీమిండియాకు కష్టమేమీ కాదు.

**జోరుమీదున్న సఫారీ..**

రెండో టి20లో అద్భుత విజయం సాధించిన సౌతాఫ్రికా ఈ పోరుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లాలనే పట్టుదలతో ఉంది. అయితే బ్యాటింగ్ వైఫల్యం సౌతాఫ్రికాకు అతి పెద్ద సమస్యగా మారింది. రెండు మ్యాచుల్లో సఫారీ బ్యాటర్లు తడబడ్డారు. ఈసారి మాత్రం ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ముందుకు సాగాలనే పట్టుదలతో ఉన్నారు. బౌలర్లు కూడా జోరుమీదున్నారు. దీంతో ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికాకు గెలుపు అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి.

# భారత్‌కు రెండో విజయం



**రాజ్‌గిర్:**

మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్ భారత్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మంగళవారం చివరి వరకు ఆసక్తికరంగా సాగిన రెండో మ్యాచ్‌లో భారత మహిళా టీమ్ 3-2 గోల్స్ తేడాతో దక్షిణ కొరియా జట్టును ఓడించింది. ఆట మూడో నిమిషంలోనే భారత్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. స్టార్ క్రీడాకారిణి సంగీత కుమారి భారత్‌కు తొలి గోల్ సాధించి పెట్టింది. తర్వాత భారత్ మరింత దూకుడుగా ఆడింది. కొరియా కూడా స్కోరును సమం చేసేందుకు తీవ్రంగా శ్రమించింది. అయితే కొరియా ప్రయత్నాలను భారత క్రీడాకారిణిలు తిప్పికొట్టడంలో సఫలమయ్యారు. ఇక ఆట 20వ నిమిషంలో దీపిక భారత్‌కు రెండో గోల్ అందించింది. దీపిక అద్భుత ప్రతిభతో ఈ గోల్‌ను సాధించింది. దీంతో ప్రథమార్ధం ముగిసే సమయానికి భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్ధంలో మాత్రం కొరియా ఆధిపత్యం చెలాయించింది. అద్భుత ఆటతో భారత్‌ను హడలెత్తించింది. ఇదే క్రమంలో 34వ నిమిషంలో కొరియా తొలి గోల్‌ను నమోదు చేసింది. యురి లీ ఈ గోల్ సాధించింది. మరో నాలుగు నిమిషాల తర్వాత రెండో గోల్‌ను సాధించింది. ఇయున్‌బి చియాన్ 38వ నిమిషంలో ఈ గోల్ సాధించి పెట్టింది. దీంతో కొరియా 2-2తో స్కోరును సమం చేసింది. తర్వాత ఇరు జట్లు సర్వం ఒడ్డి పోరాడాయి. ఆధిక్యం సాధించేందుకు తీవ్రంగా శ్రమించాయి. ఆట మరో మూడు నిమిషాల్లో ముగుస్తుందనగా భారత్ శ్రమ ఫలించింది. దీపిక 57వ నిమిషంలో జట్టుకు చిరస్మరణీయ గోల్‌ను అందించింది. ఈ ఆధిక్యాన్ని చివరి వరకు కాపాడుకోవడంలో సఫలమైన భారత్ 3-2తో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో మలేసియాను ఓడించిన భారత్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది.

# ఆస్ట్రేలియా మీడియాలో విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ మేనియా..








**పెర్త్:** ఈనెల 22 నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం విరాట్ కోహ్లి ముందుగానే ఆస్ట్రేలియాలో అడుగుపెట్టాడు. ఆదివారమే ఈ స్టార్ బ్యాటర్ పెర్త్ చేరుకున్నాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో దారుణంగా విఫలమైన అతడు.. ఆసీస్‌పై రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు. టీమ్‌ఇండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ కూడా ఆస్ట్రేలియాకు చేరుకున్నాడు. కొంతకాలంగా ఈ యువ ఆటగాడు టెస్టుల్లో నిలకడగా ఆడుతున్న సంగతి తెలిసిందే. ఆసీస్‌తో జరిగే సిరీస్‌లో అతడిపై భారీ అంచనాలున్నాయి. మరోవైపు, కోహ్లి, యశస్వి జైస్వాల్‌ను ఆస్ట్రేలియా మీడియా ప్రశంసలతో ముంచెత్తుతోంది. వీరిద్దరిని హైలైట్ చేస్తూ పలు పత్రికలు వార్తా కథనాలు ప్రచురించాయి. 'ది డైలీ టెలిగ్రాఫ్' వార్తా పత్రిక కోహ్లి నిలబడి ఉన్న ఫొటోను ఫ్రంట్ కవర్ పేజీలో ప్రచురించింది. ఏ ఫార్మాట్‌లో ఎన్ని మ్యాచ్‌లు ఆడాడు, ఎన్ని పరుగులు, సెంచరీలు చేశాడు, సగటు ఎంత? అనే వివరాలను పొందుపర్చింది. అదే వార్తా పత్రిక గతంలో యశస్వి జైస్వాల్‌ను సెంచరీ చేసిన ఫొటోను ప్రచురించి 'కొత్త రాజు' అనే అర్థం వచ్చేలా హెడ్డింగ్ పెట్టింది. దీనికి హిందీ, పంజాబీ భాషలోనూ ఫాంట్లను జోడించింది. దీనికి సంబంధించిన చిత్రాలను భారత క్రీడాభిమానులు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తూ ఖుషీ అవుతున్నారు. టీమ్‌ఇండియాకు బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ చాలా కీలకం. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే భారత్ 4-0తో ఈ సిరీస్‌ను సొంతం చేసుకోవాల్సి ఉంటుంది. స్వదేశంలో కివీస్ చేతిలో పరాభవం ఎదుర్కొన్న టీమ్‌ఇండియా.. కంగారుల గడ్డపై ఎలా ఆడుతుందనేది ఆసక్తికరంగా మారింది. భారత జట్టు గత రెండు పర్యటనల్లో ఆసీస్‌ను ఓడించడం విశేషం.

## స్వేచ్ఛ కోరుకున్నా: రాహుల్



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టును వీడటంపై కేఎల్ రాహుల్ మౌనాన్ని వీడాడు. తాను స్వేచ్ఛ కోరుకున్నట్లు రాహుల్ తెలిపాడు. "కొత్తగా ప్రారంభించాలని అనుకున్నా. కొత్త అవకాశాల్ని అన్వేషించాలని భావించా. నాకు స్వేచ్ఛ దొరికే దగ్గర ఆడాలని కోరుకున్నా. కొన్నిసార్లు దూరంగా వెళితే మనకు కావాల్సింది దొరుకుతుంది. జట్టు వాతావరణం తేలికగా ఉంటుంది. కొంతకాలంగా టీ20 జట్టుకు దూరంగా ఉన్నా. ఆటగాడిగా నా సామర్థ్యమేమిటో నాకు తెలుసు. మునుపటి స్థాయికి చేరుకోడానికి ఏం చేయాలో కూడా తెలుసు. ఈ ఐపీఎల్ సీజన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. భారత టీ20 జట్టులో చోటు సంపాదించడమే నా లక్ష్యం" అని రాహుల్ పేర్కొన్నాడు.

# సింధు, లక్ష్య గాడినపడేనా!



**కుమమోటో (జపాన్):**

భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్‌లు జపాన్ మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గత కొంతకాలంగా ఫామ్‌లో లేక ఇబ్బందులు పడుతున్న సింధు, లక్ష్య.. జపాన్ మాస్టర్స్‌లో లయను దొరకబుచ్చుకోవాలని భావిస్తున్నారు. మంగళవారం ప్రారంభమయ్యే ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో బుసానన్ (థాయ్‌లాండ్)తో సింధు తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో లియోంగ్ జున్ (మలేసియా)తో లక్ష్య తన పోరాటాన్ని ప్రారంభిస్తాడు. మహిళల డబుల్స్ తొలి రౌండ్లో యిన్ హ్యూ లిన్ యున్ (చైనీస్ తైపీ) జంటతో గాయత్రి గోపీచంద్ ట్రీసా జాలీ జోడీ పోటీపడనుంది

# మలేసియాను చిత్తుచేసి




**రాజ్‌గిర్ (బీహార్):**

మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఘనంగా మొదలెట్టింది. సోమవారం తొలి మ్యాచ్‌లో ఆ జట్టు 40 తేడాతో మలేసియాను చిత్తుచేసింది. సంగీత (8వ, 55వ నిమిషాల్లో) రెండు గోల్స్‌తో సత్తాచాటగా.. ప్రీతి దూబె (43వ), ఉదిత (44వ) చెరోసారి బంతిని గోల్‌పోస్టులోకి పంపించారు. ఆరంభంలో మలేసియా కాస్త జోరు ప్రదర్శించింది. అయిదో నిమిషంలోనే ఆ జట్టు పెనాల్టీ కార్నర్ (పీసీ) దక్కినా.. మన రక్షణశ్రేణి బలంగా నిలబడి గోల్ కాకుండా అడ్డుకుంది. అక్కడి నుంచి భారత్ వేగం పెంచింది. దాడులను ఉద్ధృతం చేసింది. రెండు నిమిషాల వ్యవధిలోనే టీమ్‌ఇండియాకు రెండు పీసీలు దక్కగా.. రెండోదాన్ని సద్వినియోగం చేసిన సంగీత జట్టు ఖాతా తెరిచింది. కానీ ఆ తర్వాత మరో గోల్ చేసేందుకు భారత్‌కు బాగానే సమయం పట్టింది. మధ్యలో పీసీలు, ఇతర గోల్ ప్రయత్నాలు విఫలమయ్యాయి. మూడో క్వార్టర్ చివర్లో బంతిని గోల్‌పోస్టులోకి పంపిన ప్రీతి ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. ఆ వెంటనే పీసీని ఉదిత గోల్‌గా మలచింది. ఆఖర్లో సంగీత అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో భారత్‌కు అదిరే ముగింపునిచ్చింది. భారత్ మంగళవారం తర్వాతి మ్యాచ్‌లో దక్షిణ కొరియాతో తలపడుతుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ దూరం?
# దక్షిణాఫ్రికాలో టోర్నీ!

**దుబాయ్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కులను పాకిస్థాన్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మ్యాచ్‌ల నిర్వహణకు మూడు స్టేడియాల్లో ఆధునికీకరణ పనులు చేపడుతోంది. అయితే, పాకిస్థాన్‌కు వెళ్లి టోర్నీలో ఆడేందుకు భారత జట్టు సిద్ధంగా లేదు. టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తేనే పాల్గొంటామని భారత్ ఐసీసీకి తేల్చి చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహించాలని పాక్ క్రికెట్ బోర్డు (PCB)ని ఐసీసీ కోరింది. కానీ, ఈ ప్రతిపాదనకు పీసీబీ అంగీకరించలేదట. తమ ఆతిథ్య హక్కులను తగ్గిస్తే ఏకంగా టోర్నీని వీడాలని పాక్ నిర్ణయించుకున్నట్లు సమాచారం.
ఇరు దేశాల మధ్య వివాదాలు పరిష్కారమయ్యే వరకు.. భారత్‌లో జరిగే మరే ఇతర ఐసీసీ ఈవెంట్లలోనూ పాల్గొనకూడదని పాక్ భావిస్తోందట. 2036 ఒలింపిక్స్ నిర్వహణకు తమ ఆసక్తిని తెలియజేస్తూ ఐఓసీ భవిష్యత్ ఆతిథ్య కమిషన్‌కు భారత్ లేఖ ఇచ్చింది. అయితే పాకిస్థాన్ ఇందుకు వ్యతిరేకంగా లాబీయింగ్ చేయాలనుకుంటుందని పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఒకవేళ పీసీబీ ఇలాగే మొండిగా వ్యవహరించి హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించకపోతే టోర్నీ మొత్తాన్ని సౌతాఫ్రికాలో నిర్వహించే అవకాశమున్నట్లు సమాచారం. "ప్రస్తుతం హైబ్రిడ్ మోడల్ విధానంలో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించడంపై ఎలాంటి చర్చలు జరగలేదు. మొత్తం పరిస్థితిని పీసీబీ అంచనా వేస్తోంది. తదుపరి ఏం చేయాలనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ వ్యవహారంపై పాక్ ప్రభుత్వం, బోర్డు చర్చలు జరుపుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బోర్డు పనిచేస్తుంది" అని పీసీబీ అధికారి ఒకరు తెలిపారు.




**'అలా జరిగితే పాక్‌కు రెండు పాయింట్లు కేటాయించాలి'**

హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరిగి భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటే పాక్‌కు రెండు పాయింట్లు కేటాయించాలని ఆ దేశ మాజీ క్రికెటర్ బసిత్ అలీ డిమాండ్ చేశాడు. 1996 ప్రపంచకప్‌లో భద్రతా కారణాల దృష్ట్యా వెస్టిండీస్, ఆస్ట్రేలియా తమ మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడటానికి నిరాకరించాయి. దీంతో శ్రీలంకకు నాలుగు పాయింట్లు కేటాయించిన విషయాన్ని బసిత్ అలీ గుర్తు చేశాడు. "1996 ప్రపంచకప్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా శ్రీలంకకు వెళ్లలేదు. దీంతో లంకకు నాలుగు పాయింట్లు ఇచ్చిన విషయం గుర్తుందా? భారత్, పాకిస్థాన్‌లను వేర్వేరు గ్రూప్‌లలో ఉంచడానికి ప్రయత్నిస్తే ఐసీసీ తిరస్కరిస్తుంది. పాకిస్థాన్, భారత్ ఎప్పుడూ ఒకే గ్రూప్‌లో ఉంటాయి. ఎందుకంటే డబ్బు కోసం. టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరిగితే టీమ్‌ఇండియా పాకిస్థాన్‌కు రాదు. కాబట్టి.. పాకిస్థాన్‌కు కూడా రెండు పాయింట్లు ఇవ్వాల్సిందే. గతంలోనూ అదే జరిగింది. ఇప్పుడు అదే చేయండి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం విషయంలో పాకిస్థాన్ కఠినంగా ఉండాలి. టోర్నీ పాక్‌లో జరిగేలా పట్టుబట్టాలి. టోర్నమెంట్‌ను వేరే దేశంలో నిర్వహిస్తే పాక్ ఆడకూడదు. అలా చేస్తే పాకిస్థాన్‌పై నిషేధం విధించాలని కొందరు అంటున్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# ఈ భూమ్మీద ఎక్కడాలేని వాసుదేవుడి విగ్రహం అది

"నేటి తరానికి పురాణ కథల్ని చెప్పడంలో మాస్టర్ ప్రశాంత్‌వర్మ. కృష్ణుడు, కంసుడు స్ఫూర్తితో ఆయన రాసిన ఈ కథని అంతే బాగా తెరకెక్కించారు అర్జున్ జంధ్యాల. కచ్చితంగా ఇదొక ప్రత్యేకమైన చిత్రం అవుతుంది" అన్నారు ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి. ఆయన ముఖ్య అతిథిగా మంగళవారం హైదరాబాద్‌లో 'దేవకీ నందన వాసుదేవ' ట్రైలర్ విడుదల కార్యక్రమం జరిగింది. 'ఈ భూమ్మీద ఎక్కడా లేని విధంగా సుదర్శన చక్రంతో వాసుదేవుడి విగ్రహం...' అంటూ మొదలవుతుంది ట్రైలర్. దైవత్వం, సామాజికాంశాల మేళవింపుగా ఈ చిత్రం రూపొందినట్టు స్పష్టమవుతోంది. అశోక్ గల్లా, మానస వారణాసి జంటగా నటించిన చిత్రమిది. అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించగా సోమినేని బాలకృష్ణ నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పకులు. ఈ చిత్రం ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకొస్తోంది. కథానాయకులు రానా దగ్గుబాటి, సందీప్‌కిషన్‌తో కలిసి జయదేవ్ గల్లా ట్రైలర్‌ని విడుదల చేశారు. అనంతరం రానా మాట్లాడుతూ "అశోక్ తొలి చిత్రం 'హీరో' చూశా. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే నటుడిగా తనలోని ఎదుగుదల కనిపించింది. మానస తెలుగమ్మాయి. చాలా రోజుల తర్వాత తెలుగులో మాట్లాడే అమ్మాయిని హీరోయిన్‌గా చూడటం ఆనందంగా ఉంది" అన్నారు. సందీప్‌కిషన్ మాట్లాడుతూ "ప్రశాంత్ వర్మ దగ్గర ఉన్న కథల్లో నాకు బాగా నచ్చిన స్క్రిప్ట్ ఇది. అశోక్ చేయడం ఆనందంగా ఉంది. హీరోహీరోయిన్ల పాత్రలు చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమాని పెద్ద తెరపై చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అన్నారు. ప్రముఖ దర్శకుడు, ఈ చిత్ర కథా రచయిత ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ "ఈ కథని నేను చాలా రోజుల కిందే రాశా. దీనిపై అశోక్ పేరు రాసి ఉంది. ఈ కథని అర్జున్ జంధ్యాల తెరపైకి తీసుకొచ్చిన విధానం చాలా బాగుంది. అశోక్, మానస నటన ఆకట్టుకుంది. కుటుంబ వినోదం ఉన్న మంచి చిత్రమిది. దర్శకుడు అర్జున్, కథానాయకుడు అశోక్ ఈ సినిమాతో మరో మెట్టు ఎక్కుతార"ని చెప్పారు. "ఈ సినిమా ఆరంభం నుంచి నన్నెంతగానో ప్రోత్సహించిన జయదేవ్, ప్రశాంత్ వర్మలకు కృతజ్ఞతలు. సాయిమాధవ్ బుర్రా మాటలు, భీమ్స్ సంగీతం, ఇతర సాంకేతిక బృందం పనితీరు చిత్రానికి ప్రధానబలం" అన్నారు దర్శకుడు అర్జున్ జంధ్యాల. కథానాయకుడు మాట్లాడుతూ "ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథని తన విజన్‌తో మరో స్థాయికి తీసుకెళ్లారు దర్శకుడు అర్జున్ జంధ్యాల. ట్రైలర్‌కి వచ్చిన స్పందన చూసిన తర్వాత చాలా ప్రశాంతంగా ఉంది. అందరం థియేటర్లలో కలుద్దాం" అన్నారు. "దైవత్వం, థ్రిల్లింగ్ అంశాలున్న ఓ వాణిజ్య చిత్రమిది. ఇంత మంచి బృందంతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది" అన్నారు కథానాయిక మానస వారణాసి. "అశోక్ తొలి సినిమా 'హీరో' విడుదల సమయంలో కొవిడ్ వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా ఆ సినిమాకి మంచి ప్రశంసలు దక్కాయి. తన నటనని అందరూ మెచ్చుకున్నారు. తండ్రిగా నేను ఎంతో ఆనందించా. రెండో చిత్రమైన 'దేవకీ నందన వాసుదేవ'ని అందరూ ఓ సవాల్‌గా తీసుకుని చేశారు. ఈ సినిమాతో ఈ బృందమంతా మరో స్థాయికి వెళుతుంది. ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథ చాలా  ప్రత్యేకంగా నిలుస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో పంపిణీదారుడు శంకర్‌తోపాటు ఇతర చిత్ర బృందం పాల్గొంది.

# లేడీ సింగమ్ వచ్చి తీరుతుంది

బాలీవుడ్ అగ్ర దర్శకుడు రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్‌లో పోలీసు పాత్రలకు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన తెరకెక్కించిన 'సింగమ్ అగైన్'లో ప్రముఖ కథానాయిక దీపికా పదుకొణెని డి.సి.పి శక్తి శెట్టిగా అతిథి పాత్రలో చూపించారు. కానీ లేడీ సింగమ్‌తో పూర్తిస్థాయి నాయికా ప్రాధాన్య చిత్రం చేయాలని రోహిత్ ఆలోచన. కానీ అది పట్టాలెక్కడం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రోహిత్ ఈ విషయం పై స్పష్టతనిచ్చారు. "దీపిక పదుకొణెతో లేడీ సింగమ్ తరహా సినిమా కచ్చితంగా ఉంటుంది. నా మనసులో ఆ కథకు సంబంధించిన బలమైన ఆలోచన ఉంది. కానీ దాన్ని స్క్రిప్ట్‌గా మార్చడానికే కుదర లేదు. ఏది ఏమైనా లేడీ సింగమ్ సినిమా అయితే కచ్చితంగా ఉంటుంది"అని చెప్పారు.



# మంచి కథ.. వినోదమున్న చిత్రం జీబ్రా: చిరంజీవి



సత్యదేవ్, డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ తెరకెక్కించిన బహుభాషా చిత్రం 'జీబ్రా'. ఎస్.ఎన్. రెడ్డి, ఎస్.పద్మజ, బాల సుందరం, దినేశ్ సుందరం సంయుక్తంగా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో కథానాయికలు. సత్యరాజ్, సునీల్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ట్రైలర్‌ను కథానాయకుడు చిరంజీవి హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఈరోజుల్లో కంటెంట్ బాగుంటే దాన్ని ఆస్వాదించడానికి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటున్నారు. ఆ విషయాన్ని దీపావళి సినిమాలన్నీ నిరూపించాయి. అలాగే ఈ ఏడాది వచ్చిన ఎన్నో చిన్న చిత్రాలు నిరూపించాయి. ఈ 'జీబ్రా' ట్రైలర్ చూస్తుంటే ఇందులో మంచి కథ, వినోదం ఉందని అర్థమవుతోంది. క్రైమ్ ఎలిమెంట్స్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయని విన్నాను. వీటన్నింటికీ బలమైన తారాగణం కూడా తోడైంది. సత్య నాకు మరో తమ్ముడి లాంటి వాడు. అతనిలోని నిజాయతీ నాకు బాగా నచ్చుతుంది. తనలోని విలక్షణమైన నటన నచ్చి 'గాడ్‌ఫాదర్'లో అవకాశమిచ్చా. తను నా నమ్మకాన్ని నిలబెట్టాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో తనలాంటి విలక్షణమైన నటులు తక్కువైపోయారు. ఈ చిత్రంలో తన సెటిల్డ్ కామెడీతో.. యాక్షన్‌తో తనకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని నమ్ముతున్నా. కచ్చితంగా ఈ బొమ్మ సూపర్ హిట్ అవ్వాలి.. అవుతుంది" అన్నారు. "సినిమా తొలి సీన్ నుంచే కథ మొదలైపోతుంది. చివరి 40నిమిషాలు సినిమా ప్రేక్షకుల్ని సీటు అంచున కూర్చోబెడుతుంది. సత్యదేవ్ ఈ చిత్రంతో కచ్చితంగా ఓ క్లీన్ హిట్ అందుకుంటాడు" అన్నారు దర్శకుడు ఈశ్వర్ కార్తీక్. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ.. "చిరంజీవి మా ట్రైలర్ వేడుకకు రావడంతోనే ఈ సినిమా విజయవంతమైందని నమ్ముతున్నా. నా కెరీర్‌లోనే చాలా పెద్ద చిత్రమిది. దీన్ని నా తొలి సినిమాలా భావిస్తున్నా. ఈ చిత్రాన్ని చిరంజీవికి అంకితమిస్తున్నా. ఇక నుంచి కచ్చితంగా కొత్త సత్యదేవ్‌ను చూస్తారు. ప్రేక్షకులకు మంచి సినిమాలందిస్తా" అన్నారు. "ఇది మంచి ఫ్యామిలీ, మాస్ ఎంటర్‌టైనర్. కచ్చితంగా అందర్నీ అలరిస్తుంది" అన్నారు హీరో ధనంజయ. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ వర్మ, వెంకటేశ్ మహా, బాల సుందరం, వై.రవిశంకర్, దినేశ్, జెన్నీఫర్, అనిల్ క్రిష్, సత్య పొన్మార్, పూర్ణాచారి, అమృత తదితరులు పాల్గొన్నారు.

# టైటిల్ టీజర్ 15న

బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. చాందిని చౌదరి కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర టైటిల్ టీజర్‌ను ఈ నెల 15న విడుదల చేయనున్నాయి చిత్ర వర్గాలు. ఈ విషయాన్ని మంగళవారం అధికారికంగా ప్రకటించారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో బాలకృష్ణ రెండు కోణాల్లో సాగే పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: విజయ్ కార్తీక్ కన్నన్.



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657